RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 01 సెప్టెంబర్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ. 2.00 | సంపుటి:22 | సంచిక:81

# కేసీఆర్ రాజీనామా చేయాలి :రేవంత్‌రెడ్డి









**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**

హైదరాబాద్ మూసీ నదిపై అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ మార్గంలో కొత్తగా నిర్మించిన ముసారాంబాగ్ హై లెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. బ్రిడ్జికి సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.

400 మీటర్ల పొడవైన ముసారాంబాగ్ బ్రిడ్జిని రూ. 52 కోట్లతో నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వీ హనుమంత రావు ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ అసదుద్దీన్ ఓవైసీ , శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ , మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, శ్రీగణేష్ , నవీన్ యాదవ్ గారితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ విశ్వనగరంగా మారి విద్య, ఉద్యోగ అవకాశాలతో పాటు ఐటీ, సినిమా పరిశ్రమలకు అవకాశం ఇచ్చింది..

హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీపడేలా ముందుకు పోతోంది..

ఎంత వేగంగా జనాభా పెరుగుతుందో, అంత వేగంగా మౌలిక వసతులను పెంచుకోలేకపోతున్నాం..

హైదరాబాద్, తెలంగాణను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నాం..

తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ అని విభజించాం..

క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చర్ సెక్టార్‌ను అభివృద్ధి చేస్తున్నాం..

అంబర్‌పేట నియోజకవర్గం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోంది..

ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలు లేవు..

మూసీ మురికి ఒక వైపు, వరదలు మరో వైపు అంబర్‌పేటను ఇబ్బందిపెడుతున్నాయి..

చిన్న వర్షం వచ్చినా మూసారాంబాగ్ బ్రిడ్జిపై వరద వచ్చేది.. అనేక మంది ప్రాణాలు పోయాయి..

పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు ఎందుకు బ్రిడ్జి కట్టలేదు..?

రెండేళ్లలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించుకున్నాం..

ప్రతి పేదవాడికి డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పారు.. పదేళ్లలో అంబర్‌పేటలో ఇళ్లు కట్టించి ఇచ్చారా..?

పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తే ప్రతి పేదవాడికి ఇల్లు వచ్చేది..

కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లను దళారులకు ఇచ్చారు.. పేదలకు కాదు..

ఎక్కడి వారికి అక్కడే ఇళ్లు కట్టి ఇస్తే ప్రయోజనం ఉంటుంది..

అంబర్‌పేటలో పదెకరాల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం..

బతుకమ్మ కుంటను చెరపట్టింది ఎవరు..?

ఏ నాయకుడు వస్తే హెలికాప్టర్‌లో పూలు చల్లి బతుకమ్మ కుంటను చెరపట్టింది ఎవరో అందరికీ తెలుసు..

బతుకమ్మ కుంటను పునరుద్ధరించాం.. ఎండాకాలంలో కూడా నీళ్లు ఊరాయి..

బతుకమ్మ కుంటకు వచ్చి విమలక్క పాటలు పాడింది..

ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే ఆయన బతుకమ్మ కుంటను ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు..

ఆయనకు ఎవరు మద్దతు ఇస్తున్నారో ఆలోచించాలి..

బతుకమ్మ కుంటను పునరుద్ధరించి మీకే అప్పగించాం..

హైడ్రాను తెచ్చానని నాపై ఆరోపణలు చేసి నిందిస్తున్నారు..

ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేస్తున్నది ఎవరో ప్రజలు ఆలోచించాలి..

పీసీసీ అధ్యక్షుడిగా రాష్ట్రమంతా తిరిగినప్పుడు ప్రతి ఒక్కరు ఆశీర్వదిస్తే ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది..

ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 1000 రోజులు పూర్తి చేసుకున్నాం..

ప్రజా పాలన వచ్చి ఇప్పటికి 1000 రోజులైంది..

1000 రోజుల ప్రజా పాలనపై మేం కార్యాచరణ తీసుకున్నాం.. నిరసన తెలుపుతామని కొందరు బయలుదేరారు..

పదేళ్లు తెలంగాణను నడిపించిన వాళ్లు, కబళించిన వాళ్లు ఇప్పుడు నిరసనలు తెలుపుతామంటున్నారు..

2023 డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేసి సెక్రటేరియట్‌కు వెళ్లి సమీక్ష చేస్తే 11 లక్షల మంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని చెప్పారు..

ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని చెప్పారు..

16 వేల కోట్ల మిగులుతో కాంగ్రెస్ పార్టీ కేసీఆర్‌కు తెలంగాణను అప్పగించింది..

ఏడాదికి 6,500 కోట్లు వడ్డీ కింద చెల్లిస్తే సరిపోయేది..

తొమ్మిదిన్నర ఏళ్లలో ఒకే ఒక కుటుంబం 8 లక్షల 11 వేల కోట్ల అప్పుల్లో తెలంగాణను నిండా ముంచింది..

జీతాలు, పింఛన్లు ఇవ్వలేని స్థితికి తీసుకువచ్చింది..

60 ఏళ్లలో 16 మంది ముఖ్యమంత్రులు 70 వేల కోట్ల అప్పు చేస్తే కేసీఆర్ ఒక్కడే తొమ్మిదిన్నర ఏళ్లలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేశాడు..

నెలకు 7,500 కోట్ల అసలు, మిత్తి చెల్లించాల్సి వస్తోంది..

ఏడాదికి 85 వేల కోట్ల అసలు, మిత్తి చెల్లించే పరిస్థితుల్లోకి నెట్టారు..

ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమస్యలను నేను అర్థం చేసుకుంటా..

32 నెలల్లో ఎప్పుడైనా 1వ తేదీన జీతాలు ఇవ్వకుండా ఆపామా..?

ఉద్యోగులు ఆలోచించాలి..

తుఫాన్ వచ్చినా, కరువు వచ్చినా ఒకటో తేదీనే జీతాలు వేశాం..





ఏ బ్యాంకులు నమ్మడం లేదని ఉద్యోగులు నా దగ్గరకు వచ్చారు..

ఆనాడు ఎలా ఉంది.. ఈనాడు ఎలా ఉందో ఉద్యోగులు ఆలోచించాలి..

ఐదున్నర లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఐదో తేదీనే జీతాలు ఇస్తున్నాం..

గతంలో ఆరు నెలలకొకసారి జీతాలు ఇచ్చేవాళ్లం.. కానీ ఐదో తేదీనే జీతాలు ఇస్తున్నాం..

61 ఏళ్లకు ఉద్యోగ వయోపరిమితి పెంచడంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ మా ప్రభుత్వంపై పడ్డాయి..

8 వేల కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు కేసీఆర్ పెట్టిపోయాడు..

రెండు నెలల్లో 6 వేల కోట్ల రిటైర్మెంట్ బకాయిలు విడుదల చేశాం..

ఉద్యోగులు, వాళ్ల కుటుంబాలకు ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధరించాం..

కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే 60 మంది చనిపోతే కనీసం కన్నీరు కార్చలేదు..

ఆర్టీసీ కార్మిక గౌరవ అధ్యక్షుడిగా ఉన్న హరీష్ రావు బయటకు రాలేదు..

ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం..

32 నెలల్లో 11 వేల కోట్ల రూపాయలను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించింది..

అమ్మవారి ఇంటికి పోయినా, అమ్మోరు దర్శనానికి వెళ్లినా ఒక పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదు..

200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..

విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు తీసుకెళ్తున్నా..

25 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నాం, మధ్యాహ్న భోజనం పెడుతున్నాం..

ప్రభుత్వ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు పెట్టే పరిస్థితి వచ్చింది..

ప్రభుత్వ స్కూళ్లలో లక్ష అడ్మిషన్లు పెరిగాయి..

మిగతా 2 లో

## చేయూత పెన్షన్ దరఖాస్తు గడువు మరో 15 రోజులపాటు పెంపు

### మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గడువు పెంపు



హైదరాబాదులో సర్ ప్రక్రియ, దివ్యాంగుల కోరిక మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దివ్యంగుల మేరకు మరో 15 రోజులు గడువు పెంచినట్లు అభ్యర్థులు ఎవరైనా ఉంటే వారి పేర్లు నమోదు చేసుకుని ప్రభుత్వం వచ్చే పింఛన్ పొందాలని ఆమె కోరారు

దీనితో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 15 వరకు పొడగించిన ప్రభుత్వం


## తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా దంపతులు



హైదరాబాద్, ఆగస్టు 31,2026: సోమవార. తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, తన సతీమణి శ్రీమతి జానకి శుక్లా, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న శ్రీ శివ ప్రతాప్ శుక్లా కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

### సర్వే చేసి రైతులకు భూ ఆధార్‌తో పట్టాదార్ పాస్‌బుక్కులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: మంత్రి పొంగులేటి



రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న దశాబ్దాల భూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ భారతి రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపు తున్నామని తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణ పురంలో దాదాపు 60 ఏళ్లుగా పరిష్కారం కాని అసైన్డ్ భూముల సమస్యను భూ భారతి రీ-సర్వే ద్వారా పరిష్కరించి, 780 మంది రైతులకు 1,378 ఎకరాలకు సంబంధించిన భూ ఆ ధార్‌తో కూడిన పట్టా దార్ పాస్ బుక్కులను మంత్రి గారు పంపిణీ చేశారు.

మిగతా 2 లో

ప్రజాబలం

01 సెప్టెంబర్ 2026 మంగళవారం

## ఒకే ప్రపంచం ? ఒకే మానవత్వం

అమెరికా పర్యటనలో ఉన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూయార్క్‌లో జరిగిన మల్టీ-ఫెయిత్ డైలాగ్‌లో హిందూ?ముస్లిం సంబంధాలు, హిందుత్వ భావనపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఏ హిందువు భావించినా.. అతను హిందువుగా మిగలడంటూ పేర్కొన్నారు.. అమెరికాలోని న్యూయార్క్‌లో గల ప్రతిష్టాత్మక మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో 'అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్' ఆధ్వర్యంలో ఆగస్టు 29న విశ్వ ఏకత్వ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ కీలక ప్రసంగం చేశారు.నం అమెరికా గురించి మాట్లాడేటప్పుడు 'బహుళత్వం అనే పదాన్ని ఎక్కువగా వింటాం. కానీ, భారత్ గురించి చర్చించేటప్పుడు 'భిన్నత్వంలో ఏకత్వం' అనే పదం గుర్తుకువస్తుంది. భారత్‌ను ఒక భౌగోళిక ప్రాంతంగా మాత్రమే చూడలేం. ఈ భిన్నత్వం, ఐక్యత రెండూ భారతీయ డిఎన్ఏలోనే భాగమయ్యాయి. ఈ విశ్వంలో ప్రతి దేశానికి ఒక ప్రత్యేకమైన లక్ష్యముంటుంది" అని పేర్కొన్నారు.స్వామి వివేకానంద మాటలను గుర్తుచేస్తూ.. జగత్తుకు ఐక్యతా సందేశాన్ని అందించడం, ఆ సూత్రాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే భారత్ అసలు లక్ష్యమని ఆయన అన్నారు. "మనమంతా ఒక్కటే. వైవిధ్యం అనేది మన ఏకత్వానికి ఒక అలంకారం వంటిది. అందుకే వైవిధ్యాన్ని గౌరవించాలి, అంగీకరించాలి, జరుపుకోవాలి" అని పిలుపునిచ్చారు.రాక్షస ప్రవృత్తిమా మాట వింటేనే రక్షణ కల్పిస్తాం" అని షరతులు విధించే ధోరణి. సంస్కృతంలో రక్షణను 'రక్ష' అంటారు. తమను లొంగదీసుకునే వారిని మాత్రమే రక్షించేవారు రాక్షసులు.ధర్మం అభిప్రాయాలు, ఉపయోగాలతో సంబంధం లేకుండా అందరినీ మానవులుగా చూస్తూ, సోదరభావంతో మెలగడమే నిజమైన మానవత్వం.అంతర్గతంగా ఉన్న ఏకత్వ భావనే ధర్మమని, అది అందరినీ ఏకం చేస్తుందే తప్ప విడదీయదని మోహన్ భగవత్ అన్నారు.ప్రకృతి మరియు సమాజం పట్ల మన బాధ్యతలను గుర్తుచేస్తూ.. "మనం తినే ఆహారం రైతుల శ్రమ వల్ల, వేసుకునే బట్టలు కార్మికుల కష్టం వల్ల వస్తున్నాయి. సమాజంలో ప్రతి ఒక్కరికీ మనం రుణపడి ఉన్నాం. అందుకే తిరిగి సమాజానికి సేవ చేయడం మన బాధ్యత" అని చెప్పారు. ప్రపంచంలో స్థిరపడిన భారతీయులు తమ కర్మభూమి పట్ల విధేయతతో ఉంటూనే, జన్మభూమి విలువలను పాటించాలని ఆకాంక్షించారు.మోహన్ భాగవత్ ప్రసంగానికి ముందు, ప్రపంచవ్యాప్తంగా 30 దేశాల నుండి విచ్చేసిన 180 మంది మత నాయకులు ఒక ప్రతిజ్ఞను స్వీకరించారు. 'వన్ వరల్డ్ ? వన్ హ్యూమానిటీ' (ఒకే ప్రపంచం ? ఒకే మానవత్వం) పేరిట 5 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. మతం పేరుతో ద్వేషం, హింసను ప్రేరేపించడాన్ని ప్రపంచ మత నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. అంతర్జాతీయ సదస్సులో 39 రాష్ట్రాలు, 850 అమెరికన్ నగరాలు, 29 దేశాలకు చెందిన దాదాపు 6,000 మంది ప్రతినిధులు, 250 ఆధ్యాత్మిక-సామాజిక సంస్థలు భాగస్వామ్యమయ్యాయి.భాగవత్ అన్నారుకొంతమంది ముస్లింలు నాతో మాట్లాడుతూ ఆరెస్సెస్ అంటున్న హిందూ దేశం అంటే ఏంటి? ముస్లింలను దేశం నుంచి తరిమేయడమేనా అని అడిగారు. దానికి నేను 'అలా చేయడం హిందూత్వ కాదు. భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఎవరైనా హిందువు భావిస్తే అతను హిందువు కాదని చెప్పాను" అని ఆయన వివరించారు."మనం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని చెప్పినప్పుడు అందరికీ బహుళత్వం గుర్తుకొస్తుంది. అలాగే భారత్ అని చెప్పినప్పుడు భిన్నత్వంలో ఏకత్వం గుర్తుకొస్తుంది" అని భాగవత్ తన ప్రసంగంలో చెప్పారు.అన్ని మతాలు అంతిమంగా దైవాన్వేషణకే దారితీస్తాయని హిందూ సంప్రదాయం చెబుతోందని భాగవత్ అన్నారు. ఇతరచోట్ల రక్షణ లభించని వివిధ మతాల ప్రజలకు భారతదేశం ఎప్పటి నుంచో ఆశ్రయం కల్పిస్తోందని ఆయన చెప్పారు.అయితే, వర్గాల మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటంలో గతం'వారసత్వం' పాత్ర పోషించిందని ఆయన అన్నారు.భిన్నత్వం ఉన్నప్పటికీ అందరిలో ఒక మౌలికమైన ఐక్యత ఉందనే భావనను సమాజానికి తెలియజేయడం ఆర్ఎస్ఎస్ బాధ్యత అని ఆయన అన్నారు."మనం విధానాలను ప్రభావితం చేయాలనుకుంటున్నాం. యుద్ధాలను ఆపాలనుకుంటున్నాం. అందుకే మనం రాజకీయాలను ప్రభావితం చేయాలనుకుంటున్నాం. కానీ మనం రాజకీయాలు చేయలేం. రాజకీయాలు స్వార్థపు ఆటగా మారాయి. 'నేను నాది' ఉన్నచోట పరిష్కారం లేదు. 'మనం మనది' అనుకుంటేనే పరిష్కారం సాధ్యం" అని భాగవత్ చెప్పారు.హరియాణా గగనతలంపై 1996లో సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం, కజకిస్తాన్ ఎయిర్‌లైన్స్ విమానం ఢీకొన్న ఘటనను భాగవత్ గుర్తుచేసుకున్నారు. ఆ ప్రమాద స్థలానికి మొదటగా చేరుకున్న వారిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కూడా ఉన్నారని, గాయపడిన వారికి వారు సాయం చేశారని చెప్పారు."అతను ముస్లిం అని మేం అనుకోలేదు. మేం రాజకీయాల్లో ఉండిఉంటే, బహుశా ఇది చేయలేకపోయేవాళ్లం" అని ఆయన అన్నారు."తప్పుడు కథనాల వల్ల అపోహలు ఏర్పడతాయి. కానీ మీరు మా మధ్యకు వచ్చి మమ్మల్ని దగ్గరగా చూస్తే, ఈ అపోహలన్నీ ఒక్క రోజులోనే తొలగిపోతాయి" అని భాగవత్ చెప్పారు.ఈ సమావేశానికి నైజీరియాలోని ప్రముఖ క్యాథలిక్ మతగురువు 1994 నుండి 2019 వరకు అబుజా ఆర్చ్‌బిషప్‌గా పనిచేసిన కార్డినల్ జాన్ ఒలోరున్‌ఫెమి ఒనైయెకాన్ కూడా హాజరయ్యారు.గతపు 'వారసత్వం' గురించి ప్రస్తావించిన ఒనైయెకాన్, ఆఫ్రికాలో మతపరమైన సంఘర్షణలకు గల కారణాలలో ఒకటి మతమార్పిడి, ఆధిపత్యం కోసం ఇస్లాం - క్రైస్తవ మతాల మధ్య జరిగిన చారిత్రక పోటీ అని అన్నారు.మనం గత వారసత్వాన్ని మోస్తున్నాము. దానిని వదిలేయాలి" అని ఆయన చెప్పారు.ఆఫ్రికాలో రెండు మతాలు విస్తరిస్తున్నప్పుడు తన కుటుంబంలో కొందరు క్రైస్తవులుగా మరికొందరు ముస్లింలుగా మారారని ఆయన గుర్తు చేశారు."మతమార్పిడి, ఆధిపత్యం కోసం ఇస్లాం, క్రైస్తవ మతాలు ఆఫ్రికాలోకి పోటీగా వచ్చాయి. ఆ వైరం ఇంకా ముగియలేదు" ఒనైయెకాన్ అన్నారు.

# భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో 125 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందని, ఆ తర్వాత ఇంతవరకు సమగ్ర సర్వే జరగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం కూడా భూముల సమగ్ర సర్వేపై కనీసం ఆలోచన చేయలేదని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూ యజమానులకు అండగా నిలిచేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రాన్ని భూ వివాదాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమన్నారు.

ప్రతి అంగుళం భూమిని సర్వే చేసి, క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన పట్టాదార్ పాస్ బుక్కులను రైతులు, భూ యజమానులకు అందిస్తున్నామని చెప్పారు. నాలుగు రోజుల క్రితం తుంగతుర్తిలో 13 గ్రామాలకు చెందిన రైతులకు 3,400 ఎకరాలకు పట్టాలు అందించామని, ఇప్పుడు నారాయణపురంలో 780 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ భూభారతి ద్వారానే సాధ్యమవుతున్నాయని అన్నారు.

నారాయణపురంలో ఇంకా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న సుమారు 150 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన సమస్యను కూడా త్వరలో పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రజలే మా బలం.. ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి అర్హుడికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతామని అన్నారు.

ఇందిరమ్మ పరిపాలనలో రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశామని చెప్పారు

నిర్లక్ష్య అధికారులపై కఠిన చర్యలు

అనంతరం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రెవెన్యూ అధికారుల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు తమ తీరు మార్చుకోవాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడబోమన్నారు.

22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దన్నారు.

అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకటి, రెండు సార్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు.

ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశాలకు డిప్యూటేషన్ పేరుతో సంతకాలు చేసి కొందరు తహసీల్దార్లు/ఎంఆర్వోలు హాజరు కాకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్కరణలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# కేసీఆర్ రాజీనామా చేయాలి :రేవంత్‌రెడ్డి

ఇందిరమ్మ ఇళ్లను ఆడబిడ్డల పేరుతో ఇస్తున్నాం..

అడిగిన వాళ్లందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం.. 15 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం..

మూడు కోట్ల నలభై ఎనిమిది లక్షల మందికి ఆరు కిలోల సన్న బియ్యం ఇస్తున్నాం..

మూడు కోట్ల నలభై ఎనిమిది లక్షల మందిలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఉన్నారు.. సన్నబియ్యం తింటూ విమర్శలు చేస్తున్నారు..

కేసీఆర్ ఏనాడైనా ఆలోచించాడా..?

7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం..

హైదరాబాద్‌లో పేదల కోసం లక్ష ఇందిరమ్మ ఇళ్లు కడుతున్నాం..

ప్రజా పాలన అంటే ఇది కదా..

1000 ఎకరాల్లో కేసీఆర్, 100 ఎకరాల్లో కేటీఆర్, జన్వాడలో 50 ఎకరాల్లో కవిత ఫామ్‌హౌస్ కట్టుకున్నారు..

పేదల ఆత్మగౌరవం అయిన రేషన్ కార్డు ఇవ్వాలని ఏనాడైనా ఆలోచించారా..?

సీఎం రిలీఫ్ ఫండ్ కింద 3,500 కోట్లు ఖర్చు పెట్టాం..

త్వరలోనే ఎల్‌బీ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించుకోబోతున్నాం..

ఉస్మానియా ఆస్పత్రి వరదల్లో మునిగిపోతే 2,000 కోట్లు పెట్టి కొత్త ఆస్పత్రి కట్టాలని ఆలోచన ఎందుకు చేయలేదు..?

మా ప్రభుత్వం 2,000 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రిని నిర్మిస్తోంది..

మర్రి చెన్నారెడ్డి కాలి గోటికి కూడా సరిపోరు..

అల్వాల్ టిమ్స్ ఆస్పత్రికి మాజీ సీఎం అంజయ్య పేరు పెడతాం..

ఎల్‌బీ నగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ పేరు పెడతాం..

వరంగల్ ఆస్పత్రికి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెడతాం..

మీ పేర్లు పెట్టాలి, పోతే మీ విగ్రహాలు పెట్టాలన్నదే మీ ఆలోచన..

సెక్రటేరియట్ ముందు రాజీవ్ విగ్రహం తీస్తామంటున్నారు.. ముట్టుకోండి చూస్తాం..

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలన్న ఆలోచన కూడా రాలేదు.. సెక్రటేరియట్ ముందు మేం పెట్టాం..

మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని నెక్లెస్ రోడ్డులో పెట్టాం..

ఇది మా పరిపాలన వైఫల్యమా..?

శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మను అనాథలా రోడ్డుమీద పడేస్తే మహిళా కమిషన్ సభ్యురాలిగా చేశాను..

వీరనారి చాకలి ఐలమ్మ పేరు మహిళా యూనివర్సిటీకి పెట్టాను..

చాకలి ఐలమ్మ మనవరాలిని మహిళా కమిషన్ సభ్యురాలిని చేశాను..

నాకు, మీకు పోలికనా..?

కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే కొడుకు, అల్లుడిని మంత్రినిచేశారు..

నేను పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిని మంత్రులు చేశాను..

నేను సీఎం అయితే వి. హనుమంతరావును ప్రభుత్వ సలహాదారుగా చేశాను.. అనిల్ యాదవ్‌ను ఎంపీ చేశాను..

ఎర్రబెల్లి దయాకర్‌ను మంత్రిని చేశావు.. నేను అడ్లూరి లక్ష్మణ్‌ను మంత్రి చేశాను..

కేసీఆర్ వెంకట్ రామిరెడ్డిని ఎమ్మెల్సీ చేస్తే, నేను అద్దంకి దయాకర్‌ను ఎమ్మెల్సీ చేశాను..

కేసీఆర్ తన కొడుకును వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తే, నేను బలహీన వర్గాల బిడ్డ మహేష్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిని చేశాను..

1000 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించాను..

1931లో బ్రిటిష్ వాళ్లు కులగణన చేస్తే, మళ్లీ 100 ఏళ్ల తర్వాత తెలంగాణలో బీసీ కులగణన చేసి మోదీకి సవాల్ విసిరాం..

గిగ్ వర్కర్ల కోసం పాలసీ తెచ్చాం..

స్పోర్ట్స్, ఐటీ, టూరిజం, ఎండోమెంట్ పాలసీ తీసుకువచ్చాం..

1000 రోజుల్లో కోటి ఇరవై నాలుగు లక్షల నలభై వేల జీతం కేసీఆర్ తీసుకున్నాడు..

ప్రభుత్వ ఉద్యోగి ఏడాది పాటు విధులకు రాకపోతే డిస్మిస్ చేస్తారు.. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి..?

ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ భద్రత, వసతుల కోసం 21 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసింది..

1000 రోజుల్లో పేదలు, ఆడబిడ్డలు, విద్యార్థులు, రైతులు, దళితులు, ఆదివాసీల కోసం ఒక్క రోజైనా పనిచేశావా..?

మనమడు ఆస్పత్రికి వెళ్తే, బంధువులు ఎవరైనా చనిపోతే తప్ప బయటకు రాలేదు..

1000 రోజుల్లో ఒక్క గంటైనా సెలవు తీసుకోలేదు.. 1000 రోజుల్లో ఒక్కరోజైనా పనిచేశావా.. నీకు, నాకు పోలికనా..?

నందికి, పందికి ఉన్న తేడా ఉంది..

1000 రోజులు ప్రభుత్వ సొమ్ము మెక్కి గంట కూడా పనిచేయని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని అన్ని చోట్ల నిరసనలు తెలపాలి..

పందికొక్కుల్లా తిని ఫామ్‌హౌస్ నుంచి బయటకు రారా..?

దేశంలో ఎవరైనా ప్రతిపక్ష నాయకుడు 1000 రోజులు బయటకు రాకుండా ఉన్నారా..?

ప్రధాన ప్రతిపక్షం వైఫల్యం చెందిన రాష్ట్రం తెలంగాణ..

తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం పెట్టి కార్యకర్తల రక్తాన్ని ప్రైవేట్ ఆస్పత్రులకు అమ్ముకున్న దుర్మార్గులు..

అగ్గిపెట్టెరావుకు ఆనాడు పది పైసల అగ్గిపెట్టె దొరకలేదు..

ఇరవై రెండు కోట్ల నాలుగు లక్షల నలభై వేల జీతం తీసుకున్న ప్రతిపక్ష నాయకుడు వెంటనే రాజీనామా చేయాలని నిరసనలు తెలపాలి..

6న ఇందిరా పార్క్‌లో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి..

7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వాళ్ల ఎదురుగానే అన్ని విషయాలు చెప్తా..

తెలంగాణకు న్యాయం చేయాలని అనుకుంటే, నమ్మకం ఉంటే అసెంబ్లీకి కేసీఆర్ రావాలి..

పదేళ్లలో కేసీఆర్ ఏం చేశాడో, 1000 రోజుల్లో నేను ఏం చేశానో అసెంబ్లీలో చర్చకు సిద్ధం..

ఏనాడూ పదవిని దుర్వినియోగం చేయలేదు.. చేయను..

తెలంగాణ ఉద్యమంలో నేను, నా ముసల్ది అని చెప్పిన కేసీఆర్ ఆ తర్వాత మొత్తం తన కుటుంబాన్ని దించాడు..

గుంపు మందలా జమై మంది సొమ్ము తిన్నారు..

రేపటి నుంచి ఆరు రోజుల పాటు ప్రతిపక్ష నాయకుడు రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో నిరసనలు తెలపాలి..28వ స్థానంలో ఉన్న తెలంగాణను 18వ స్థానానికి తీసుకువచ్చాం..

10 ఏళ్లలో గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలు చేపట్టలేదు..

నోటిఫికేషన్లు ఇవ్వాలి, ప్రశ్నాపత్రాలు ముద్రించి లీక్ చేయాలి.. ఇదే గత ప్రభుత్వ విధానం..

1000 రోజుల పాలనలో 72 వేల ఉద్యోగాల భర్తీ చేశాం..

ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం..

స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేశాం..

1.70 లక్షల కోట్ల రూపాయలను 1000 రోజుల్లో రైతుల కోసం ఖర్చు చేశాం..

కేసీఆర్ వరి వేసుకుంటే ఉరేనని అన్నాడు..

20,617 కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ చేశాం..

30 వేల కోట్ల రూపాయలను ఉచిత రైతు విద్యుత్ కోసం ఖర్చు చేశాం..

తెలంగాణలో అప్పులు లేని రైతులు ఉన్నారని నీతి ఆయోగ్ చెప్పింది..

కోహెడలో అంతర్జాతీయ స్థాయి కొత్త పండ్ల మార్కెట్‌ను నిర్మిస్తున్నాం..

కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీర కట్టుకుని మహిళలు ఏనాడైనా బయటకు వచ్చారా..?

పిట్టలను బెదిరించడానికి ఆ నాడు చీరలు కట్టారు..

కమిషన్లకు కక్కుర్తిపడి ఆడబిడ్డలకు నాసిరకం చీరలు ఇచ్చారు..

కోటి మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు ఇచ్చాం..

ఆడబిడ్డలు నన్ను ఆశీర్వదిస్తున్నారు..

మీ బతుకులు బతుకమ్మ చీరల్లో ఉన్నాయి..

మా గొప్పలు ఇందిరమ్మ చీరల్లో ఉన్నాయి..

మీ బతుకులు చెడా.. నిరసన కార్యక్రమాలు చేస్తారా..?

2,100 కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ కింద బ్యాంకులకు చెల్లించాం..

మహిళా సంఘాలకు 1,000 బస్సులు కొనిచ్చి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా చేశాం..

బస్సులకు యజమానులుగా మా ఆడబిడ్డలను చేశాను..

ఆడబిడ్డలకు ప్రభుత్వ భూములు ఇచ్చి పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయిస్తున్నాం..

హైటెక్ సిటీ పక్కన మహిళా సంఘాలకు 1,000 కోట్ల విలువైన మూడున్నర ఎకరాల్లో వాళ్ల ఉత్పత్తుల విక్రయాల కోసం ఇందిరా మహిళా శక్తి స్టాల్స్ ఏర్పాటు చేశాం..

మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను అమెజాన్‌లో అమ్ముతున్నారు..

# ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

**ఆదివాసీ ప్రాంతాల ప్రత్యేక వ్యాధులపై పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయండి**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మంత్రి సీతక్క విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర**



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 31**హైదరాబాద్, ఆగస్టు 31 ములుగు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కోరారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో ఆమె భేటీ అయ్యారు.

ములుగు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, వైద్య సిబ్బంది నియామకం, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు తదితర అంశాలపై మంత్రి సీతక్క వినతిపత్రం అందజేశారు.

ఆసుపత్రిలో డ్రైనేజీ, పారిశుద్ధ్య పనుల కోసం అత్యవసరంగా రూ.50 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే రోగుల సంఖ్యకు అనుగుణంగా అదనపు ఓపీ (ఔట్ పేషెంట్) గదుల నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఆసుపత్రి నిర్వహణ, సేవల మెరుగుదలకు 50 మంది ×ఎఖీమీా వర్కర్ల నియామకానికి ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు రూ.1.20 కోట్ల నిధులు కేటాయించాలని మంత్రి సీతక్క కోరారు. 132 టెక్నికల్ పోస్టులకు గాను ప్రస్తుతం కేవలం 14 మంది పనిచేస్తున్నారని, మిగిలిన పోస్టులను భర్తీ చేసేందుకు అత్యవసరంగా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

క్రిటికల్ కేర్ బ్లాక్‌లో రోగుల సౌకర్యార్థం అత్యవసరంగా ర్యాంప్ ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలాగే 5 నుంచి 10 పడకల సామర్థ్యంతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, కంటి సంబంధిత శస్త్రచికిత్సల కోసం క్రిటికల్ కేర్ బ్లాక్‌లో అధునాతన ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలంటే ఆసుపత్రిలో ఎంఆర్ఐ యంత్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేక వ్యాధులపై పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలి

ములుగు వంటి ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హీమోఫీలియా వంటి వ్యాధులు అధికంగా కనిపిస్తున్న నేపథ్యంలో, ఈ వ్యాధులపై ప్రత్యేక అధ్యయనం, నిర్ధారణ, చికిత్స కోసం ములుగు జిల్లాలో ఒక ప్రత్యేక రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కోరారు.

ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో కనిపించే ప్రత్యేక ఆరోగ్య సమస్యలపై శాస్త్రీయ పరిశోధనలు నిర్వహించడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి, బాధితులకు మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ పరిశోధన కేంద్రం ద్వారా ఆదివాసీ గిరిజనుల ఆరోగ్య పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి, దీర్ఘకాలిక వైద్య కార్యాచరణ రూపొందించవచ్చని తెలిపారు.

ములుగు జిల్లా ప్రజలు, ముఖ్యంగా మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలు మెరుగైన వైద్య సేవల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలుగా బలోపేతం చేయాలని మంత్రి సీతక్క కోరారు.

మంత్రి సీతక్క వినతిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. సంబంధిత అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులకు సూచిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులతో విద్యార్థి సేన ధర్నా

**పాత విధానమే కొనసాగాలి...**

**పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చెయ్యాలి**

**.జీవో 97 రద్దు చేయాలి.. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి.**

**విద్యార్థి సేన వ్యవస్థాపకుడు టి. కే శివప్రసాద్**

రంగారెడ్డి షాద్‌నగర్ ముఖ్య కూడలిలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన అధ్యక్షుడు టి.కె. శివ ప్రసాద్ మాట్లాడుతూ.. జీఓ నంబర్ 97 వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. మూడు సంవత్సరాల పాటు విద్యార్థులు ఎంతో కష్టపడి సాంకేతిక నైపుణ్యాలను అభ్యసించారని, వారి భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు.పాలిటెక్నిక్ విద్యపై ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసినట్లు చెబుతున్నప్పుడు, ఇదే అంశంపై ముందుగానే కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థుల అభిప్రాయాలను ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల భవిష్యత్తుపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే జీఓ నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని శివకుమార్ డిమాండ్ చేశారు. జీఓను రద్దు చేయకపోతే విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, వారి భవిష్యత్తుకు నష్టం కలగకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

# హైదరాబాద్‌లో స్పోర్ట్ ఎక్స్‌పో ఇండియా 2026 ప్రారంభం

## హైటెక్స్‌లో రెండు రోజుల ప్రదర్శన..

## 50కి పైగా ఎగ్జిబిటర్లు, లైవ్ స్పోర్ట్స్ పోటీలు..

## క్రీడాకారులు, బ్రాండ్లు, ఫిట్‌నెస్ కమ్యూనిటీలకు వేదిక

## స్పోర్ట్స్, ఫిట్‌నెస్, న్యూట్రిషన్, వెల్‌నెస్ రంగాలకు సంబంధించిన

## స్పోర్ట్ ఎక్స్‌పో ఇండియా రెండు రోజుల ప్రదర్శన

హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభమైంది. హైటెక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో తయారీదారులు, ప్రముఖ బ్రాండ్లు, డిస్ట్రిబ్యూటర్లు, పరిశ్రమ నిపుణులు, స్పోర్ట్స్ కమ్యూనిటీలు, వినియోగదారులు ఒకే వేదికపైకి వచ్చారు. ఈ 9వ ఎడిషన్ స్పోర్ట్ ఎగ్జిబిషన్‌ను హైటెక్స్ డైరెక్టర్ కున శంకర్, ఎన్ఎండీసీ డైరెక్టర్ పర్సనల్ కృష్ణ కుమార్ ఠాకూర్ , హైదరాబాద్ రన్నర్స్ రేస్ డైరెక్టర్ రాజేష్ వెట్చా కలిసి ప్రారంభించారు.స్పోర్ట్ ఎక్స్‌పో ఇండియా 2026లో 50కి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నారు. స్పోర్ట్స్, ఫిట్‌నెస్, న్యూట్రిషన్, వెల్‌నెస్ విభాగాలకు సంబంధించిన ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించడంతో పాటు లైవ్ స్పోర్ట్స్ టోర్నమెంట్లు, వివిధ క్రీడా పోటీలు, డెమోన్స్ట్రేషన్లు, ఇంటరాక్టివ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మీడియాతో హైటెక్స్ డైరెక్టర్ కున శంకర్ మాట్లాడుతూ.. స్పోర్ట్ ఎక్స్‌పో ఇండియా క్రీడా రంగంలోని బ్రాండ్లు, వినియోగదారులు నేరుగా అనుసంధానం అయ్యే వేదికగా అభివృద్ధి చెందుతోందన్నారు. క్రీడాకారులు, కోచ్‌లు, ఫిట్‌నెస్ ఔత్సాహికులు, పరిశ్రమ నిపుణులు పరస్పరం కలుసుకుని, ఆలోచనలు పంచుకోవడంతో పాటు కొత్త ఉత్పత్తులు, ఆవిష్కరణలను ఈ ఎక్స్‌పో కల్పిస్తోందని తెలిపారు. క్రీడలకు పూర్తిగా అంకితమైన వేదికగా స్పోర్ట్ ఎక్స్‌పోను రూపొందించాం. ప్రతి సంవత్సరం క్రీడాకారులు, నిపుణులు, బ్రాండ్లు, సంస్థలు, క్రీడాభిమానులను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నాం. స్పోర్ట్ ఎక్స్‌పో కేవలం ఉత్పత్తుల ప్రదర్శనకే పరిమితం కాకుండా, పోటీలు, డెమోన్స్ట్రేషన్లు, సెమినార్లు వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని కున శంకర్ తెలిపారు.హైదరాబాద్ మారథాన్‌కు కర్టెన్ రైజర్‌గా స్పోర్ట్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని, దేశంలో రెండో అతిపెద్ద మారథాన్‌గా పేరొందిన హైదరాబాద్ మారథాన్‌కు 25,000 మందికి పైగా సందర్శకులను ఈ వేదిక ఆకర్షిస్తోందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను ప్రముఖ క్రీడా, ఫిట్‌నెస్ ఈవెంట్లకు వేదికగా మరింత బలోపేతం చేయడంలో స్పోర్ట్ ఎక్స్‌పో ఇండియా 2026 కీలకంగా నిలుస్తుందన్నారు.

# చెరువుల భద్రతకు తక్షణ చర్యలు

## దెబ్బతిన్న వాటికి అత్యవసర మరమ్మతులు చేపట్టాలి: విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి , ఆగస్టు 31:**వేములవాడ నియోజకవర్గంలోని దెబ్బతిన్న చెరువులకు అత్యవసర మరమ్మతులు చేపట్టేందుకు వెంటనే ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో చెరువుల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని 394 చెరువులను పరిశీలించి, మరమ్మతులు అవసరమైన వాటిని గుర్తించినట్లు తెలిపారు. ముఖ్యంగా మత్తడులు, మత్తడి కింద బండ్లు, తూములు దెబ్బతిన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బలహీనంగా ఉన్న చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గుర్తించిన పనులకు ఎస్టిమేట్లు సిద్ధం చేసి, నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# జోగులాంబ రైల్వే గేట్ వద్ద ఆర్వోబీ (ఖీూః) నిర్మాణానికి రూ.45 కోట్లు

## గద్వాలకు రైలు కనెక్టివిటీ మరింత పెంచుతాం

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

గద్వాల ప్రపంచ ప్రఖ్యాత శక్తిపీఠమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల రద్దీ నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జోగులాంబ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే గేట్ వద్ద ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, ఆ గేట్ను ఆర్వోబీ (ఖీూః – ఖీజీతిశ్రీ ూలవతీ ఃతీతిటణవ) గా మార్చేందుకు రూ. 45 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఖీూః) నిర్మాణం పూర్తయితే భక్తులకు, స్థానికులకు ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తొలగిపోవడంతో పాటు అమ్మవారి దర్శనానికి రాకపోకలు మరింత సులభతరమవుతాయి.

కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం తెలంగాణలో రైల్వేల అభివృద్ధి అంతగా జరగలేదు. అందుకే నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తెలంగాణలో రైల్వే అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాం. అందుకే తెలంగాణలో 42 రైల్వే స్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నాం. ఈ రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులను కల్పిస్తున్నాం. గత 12 ఏళ్లుగా రైల్వే స్టేషన్లకు సంబంధించి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయిని అన్నారు.

2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించక ముందు ఉమ్మడి ఏపీ కోసం ఏడాదిలో రూ.886 కోట్లు ఖర్చు చేసేది. కానీ ఈ ఏడాది కేంద్రప్రభుత్వం సరాసరిగా రూ.5,454 కోట్లు ఖర్చు చేస్తోంది. తెలంగాణలో నూతన రైళ్లు, నూతన రైల్వే ట్రాకులు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ పనులను మోదీ ప్రభుత్వం చేస్తోంది.

2009 నుంచి 2014 వరకు 87 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్లు వేశారు. 2014 నుంచి ఇప్పటివరకు 888 కిలోమీటర్ల నూతన లైన్లు వేశారు. తెలంగాణలో 50 వేల కోట్ల విలువైన 21 రైల్వే ప్రాజెక్టులు నడుస్తున్నాయి. గత 10 సంవత్సరాలుగా 520 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, ఖీఆఃలను నిర్మించాం. ఇంకా 4,883 కోట్లతో 118 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయి. అందులో గద్వాలలో 66కోట్లతో ఒక బ్రిడ్జి మంజూరైంది. మొత్తం 108 కోట్లు గద్వాలలో రైల్వే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రైల్వే ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రప్రభుత్వం, రైల్వే అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. అంతేకాకుండా జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో మోదీ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుతం తెలంగాణలో 58 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, కార్గో టెర్మినల్స్ నిర్మాణం జరుగుతున్నాయి. తెలంగాణలో కొత్తగా 100కు పైగా కొత్త రైళ్లు తీసుకొచ్చామని అన్నారు.

తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ సిద్దిపేట లైన్ మినహా దాదాపు విద్యుదీకరణ పూర్తయింది. 174 రైల్వే స్టేషన్లలో హైస్పీడ్ వైఫై సేవలు అందిస్తున్నాం. దేశవ్యాప్తంగా రైల్వే అభివృద్ధిలో భాగంగా తెలంగాణలో 5 వందేభారత్ రైలు సేవలు అందిస్తున్నాయి. వందే భారత్ రైలు గద్వాలలో హాల్టింగ్ విషయంలో ప్రయత్నం చేస్తాం.

కాజీపేటలో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పూర్తి కానుంది. అంతర్జాతీయ స్థాయిలో కొత్త రైళ్ల ఉత్పత్తి ఇక్కడ జరగనుంది. రైల్వే ప్రమాదాలు నివారించేందుకు కవచ్ సాంకేతికతను తెలంగాణలో అమలు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా 7 బుల్లెట్ రైళ్లను ప్రకటించగా, అందులో 3 రైళ్లు తెలంగాణకు ఇచ్చారు.దీన్ని బట్టే నరేంద్రమోదీ గారి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిపై దృష్టి సారించిందనేది అర్థం చేసుకోవచ్చు. హైస్పీడ్ రైల్ ఎలివేటెడ్ కారిడార్ వస్తే హైదరాబాద్ నుంచి చెన్నై వంటి నగరాలకు చాలా వేగంగా చేరుకోవచ్చు. బుల్లెట్ రైలు వస్తే తెలంగాణలో అభివృద్ధి పెరుగుతుంది. పరిశ్రమలు, పర్యాటకులు పెరుగుతారు. బుల్లెట్ రైలు ఒక గేమ్ చేంజర్.

జిల్లా కేంద్రమైన గద్వాలకు రైలు కనెక్టివిటీ మరింత పెంచుతాం. 34 రైళ్లు ఈ స్టేషన్ నుంచి వెళ్తుంటాయి. రైల్వే అభివృద్ధి పూర్తయ్యాక మరిన్ని రైళ్లు ఆపే అవకాశం ఉంది. విమానాశ్రయం తరహాలో రైల్వే ప్లాట్ ఫాం అభివృద్ధి జరుగుతోంది. లిఫ్టులు, ఎస్కలేటర్లు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నాం. 2027 ఏప్రిల్ లోపు గద్వాల రైల్వే స్టేషన్ పనులు పూర్తికానున్నాయి. గద్వాలరైల్వే స్టేషన్ ప్రారంభించి 100 ఏళ్లు కావొస్తుంది. రైల్వే పనులు పూర్తయ్యాక వందేళ్ల పండుగను కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొందామని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భారీ కుంభకోణం ఉంది

## ఎమ్మెల్యే మాధవరం

కూకట్ పల్లి వంద రోజులో ఆరు గ్యారెంటీల 420 సంక్షేమ పథకాలు అందిస్తామని వెయ్యి రోజులైనా ఏమీ జరగలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి గద్దెనెక్కరు. నాలుగు వేల పెన్షన్లు, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేశారు. వంద రోజుల్లో సంక్షేమ పథకాలు అందిస్తామని వెయ్యి రోజులైన జాడ లేదు. బిఆర్ఎస్ పార్టీ అధినేత పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుండి వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుపుతున్నామని అన్నారు.కేసీఆర్ శంకుస్థాపన చేసిన అభివృధి పనులకు రంగులు వేసుకుంటూ రిబ్బన్లు కట్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి . కెసిఆర్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఉచితంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఏమో 5 లక్షల రూపాయలు కడితే ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామని అంటున్నాడు. నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్లుకు ఐదు లక్షల రూపాయలు కట్టగలరా..? ఒకే ఇంట్లో భార్యకు డబుల్ బెడ్ రూం వస్తే భర్తకు ఇందిరమ్మ ఇళ్లు ఎలా కేటాయించారు. ఒకే ఇంట్లో ఇద్దరికి ఇండ్లు ఎలా కేటాయిస్తారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భారీ కుంభకోణం ఉంది. ప్రజలకు మరోసారి మోసం చేయడానికి రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధం అయింది. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన పెన్షన్లు ,తులం బంగారం బాకీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలి. అబద్దాల హామీలతో గద్దెనెక్కినటువంటి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ఇందిరమ్మ ఇండ్లలో స్థానిక ఎమ్మెల్యేను పిలవకుండానే లాటరీ తీస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వన్నీ ప్రశ్నిస్తే ఎమ్మెల్యేలను ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

# ఇంటి వద్దకే బస్సు...

విజయవాడ, ఆగస్టు 31, ప్రయాణికుల కోసం ఏపీఎస్ఆర్టీసీ మరో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టనుంది. ఇంటి వద్దే పికప్ సౌకర్యం కల్పించే ఆలోచన చేస్తోంది. పదిమందికిపైగా బల్క్ బుకింగ్ చేసుకుంటే వారి ఇంటి వద్దకే బస్సును పంపించే ఆలోచన చేస్తోంది. అయితే దూరప్రాంతాలకు వెళ్లే హైయ్యండ్ బస్సు సర్వీసులలోనే ఈ విధానం అమలు చేయనున్నారు. అది కూడా విజయవాడ నగర పరిధిలో మాత్రమే ఈ విధానం అమలు చేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూ వస్తోంది. ప్రయాణికుల ఆదరణ చూరగొనేందుకు కొత్త ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ రీజియన్ ఆర్టీసీ అధికారులు ఓ సరికొత్త విధానాన్ని అనుసరించనున్నారు. ప్రయాణికుల ఇంటి వద్దకే బస్సు పికప్ సదుపాయాన్ని కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. అయితే ఇవి కేవలం కొన్ని బస్సులకే అమలు చేయనున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ అగ్రశ్రేణి బస్సులలో పదిమందికి పైగా ప్రయాణికులు తమ టికెట్లను బల్క్‌గా బుక్ చేసుకుంటే.. ఆర్టీసీ అధికారులు ఇంటి వద్దకే పికప్ కోసం బస్సును పంపించే ఆలోచన చేస్తున్నారు.మరోవైపు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన సూపర్ లగ్జరీ, ఏసీ, స్లీపర్ వంటి బస్సులు దూరప్రాంతాలకు సేవలు అందిస్తుంటాయి. ఈ బస్సులలో ప్రయాణించేందుకు మనమంతా ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటాయి. అందులో నిర్దేశించిన సమయానికి బస్టాండ్ వద్దకు చేరుకుంటూ ఉంటాం. అయితే లగేజీ ఎక్కువగా ఉన్న సమయంలో బస్సులు ఆగే చోటకు చేరుకోవడం ఒక్కొక్కసారి ఇబ్బందిగా మారుతూ ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు ఈ ఇంటి వద్దే బస్ పికప్ ఆలోచన చేస్తున్నారు. ప్రయాణికులు బల్క్‌గా టికెట్లు బుక్ చేసుకున్న సమయంలో.. వారిని ఇంటి వద్ద నుంచే పికప్ చేసుకునే సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.అయితే రాష్ట్రవ్యాప్తంగా కాకుండా తొలుత ప్రయోగాత్మకంగా విజయవాడ నగర పరిధిలోనే ఈ ఇంటి వద్దే పికప్ విధానాన్ని అమలు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా హైయ్యండ్ శ్రేణిలో ఉన్న అన్ని ఏపీఎస్ఆర్టీసీ బస్సులను ప్రయాణికుల ఇళ్ల వద్దకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎవరైతే పదికి పైగా బల్క్‌గా టికెట్లు బుక్ చేసుకుంటారో ఆ ప్రయాణికులు.. తమ బుకింగ్ సమాచారాన్ని ముందుగా ఆర్టీసీ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఈ విధానాన్ని అమలు చేసేందుకు గానూ త్వరలోనే కొత్త వ్యవస్థను అమల్లోకి తెచ్చేందుకు విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు త్వరలోనే పూర్తిగా వెల్లడికానున్నాయి

# మూడు మేయర్ సీట్లపై కమలం పార్టీకి పట్టు..

విశాఖపట్టణం, ఆగస్టు 31, ఇటు టీడీపీ. ఇటు జనసేన. కూటమిలోని ఈ రెండు పార్టీలు.. స్థానిక ఎన్నికలపై ఎవరి లెక్కల్లో వారు బిజీగా ఉన్నారు. బీజేపీ కూడా సైలెంట్‌గా ఉంటూనే పకడ్బందీ ప్లానింగ్స్ చేస్తోందట. కార్పొరేషన్ ఎన్నికల్లో డైరెక్ట్ ఫైట్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యూహాలకు పదును పెడుతోందట కమలం పార్టీ. విశాఖ మేయర్ పీఠంపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఏపీ నగర పాలక సంస్థల్లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అతిపెద్దది.

125 డివిజన్ల డీలిమిటేషన్ ప్రాసెస్ కూడా జరగబోతోంది. విశాఖ జిల్లాతో పాటు అనకాపల్లి జిల్లాలో విస్తరించి ఉంది. అందుకే ఇక్కడ మేయర్ పీఠం అంటే దాదాపు క్యాబినెట్ మంత్రితో సమానం అన్నట్లుగా భావిస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ వార్తలుఏడాదికి ఐదారు వేల కోట్ల బడ్జెట్ ఉండే గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం అంటే చాలా పెద్ద పదవి అనే చెప్పొచ్చు. ప్రత్యక్ష ఎన్నికలు జరగబోతుండటంతో తమ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దించాలని మూడు పార్టీలు ఆశిస్తున్నాయి.

బీజేపీ ఈ మేయర్ పీఠాన్ని తమకు విడిచి పెట్టాలని కోరాలని డిసైడ్ అయిందట.1979లో కాంగ్రెస్ పార్టీతో పోటీపడి మరీ ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని సొంతం చేసుకుంది బీజేపీ. అప్పుడు జనసంఘ్ రూపంలో ఉన్న బీజేపీ.. తొలిసారి విశాఖ మేయర్ అభ్యర్థిని గెలిపించుకొని హిస్టరీ క్రియేట్ చేసింది. ఇప్పటికీ విశాఖ నగరంలో బీజేపీకి మంచి పట్టు ఉన్నట్లు చెబుతుంటారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటు బీజేపీకి ఇస్తారని ప్రచారం నడిచింది. కాని పొత్తుల్లో భాగంగా పక్కనున్న అనకాపల్లి స్థానం బీజేపీకి దక్కగా.. అక్కడి నుంచి కమలం పార్టీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ గెలిచారు. విశాఖ గ్రేటర్ పరిధి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా కొంత విస్తరించి ఉంటుంది. దీంతో తమకు గ్రేటర్ పీఠం ఇస్తే ఈజీగా గెలుచుకోవచ్చనే అంచనాల్లో ఉందట కమలం పార్టీ. సేమ్‌టైమ్ గత ఎన్నికల్లో తమకు విశాఖ ఎంపీ సీటు ఇవ్వకపోవడంతో.. ఇప్పుడు మేయర్ పీఠం అయినా వదిలేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు బీజేపీ నేతలు.విశాఖ మేయర్ సీటుతో పాటు.. విజయవాడ, తిరుపతి నగర పాలక సంస్థలపై కూడా బీజేపీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ పరిధిలో బీజేపీకి ఓ ఎమ్మెల్యే, మరో ఎంపీ ఉన్నారు. 2014లో కూడా విశాఖ ఎంపీ సీటును బీజేపీ గెలిచింది. దీంతో తమకు పట్టున్న చోట మేయర్ సీటు దక్కించుకొని.. ఇంకా బలం పెంచుకునే ప్లాన్‌లో ఉన్నారట కమలనాథులు. ఇక గత ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సీటును గెలుచుకున్న బీజేపీ.. బెజవాడ మేయర్ సీటుకోసం పట్టుబట్టేందుకు రెడీ అవుతోందట. తిరుపతి మేయర్ స్థానం కూడా తమకే ఇవ్వాలని కోరబోతోందట. కూటమి పెద్దల భేటీలో తమ వాదనను బలంగా వినిపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. స్టేట్ మొత్తంలో అర్బన్ ఏరియాల్లో తమ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచుకోవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల్లో పార్టీకి తగిన ప్రాధాన్యం దక్కేలా సీట్ల సర్దుబాట్లపై దృష్టి పెట్టాలని బీజేపీ డిసైడ్ అయిందట.రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 88 మున్సిపాలిటీలు, 18 నగర పంచాయతీలు ఉన్నాయి. వీటిలో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల పంపకంపై ఇప్పటి నుంచే రాజకీయ చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా విశాఖతో పాటు విజయవాడ, తిరుపతి నగరాలు రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మికంగా కీలకమైనవి కావడంతో ఇక్కడ మేయర్ పీఠాలను దక్కించుకుంటే పార్టీకి సంస్థాగతంగా, రాజకీయంగా మరింత ప్రయోజనం ఉంటుందని బీజేపీ అంచనా వేస్తోందట.పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, స్థానిక బలాబలాలు వంటి సమీకరణలు మేయర్ అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీజేపీ నేతలు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌పై ఒత్తిడి తెస్తున్నారట.

అసెంబ్లీ ఎన్నికల్లో సర్దుబాట్ల కోసం ఫాలో అయిన విధానం కాకుండా.. ఇప్పుడు స్థానికంగా పార్టీల బలం, అభ్యర్థుల సామర్థ్యం, వార్డుల వారీగా సమీకరణాలను లెక్కలులోకి తీసుకోవాల్సి ఉంటుంది. విశాఖ, విజయవాడ, తిరుపతి మేయర్ పీఠాల కోసం బీజేపీ పట్టుబడితే.. కూటమిలోని టీడీపీ, జనసేన నుంచి స్పందన ఎలా ఉంటుందో.. కమలం పార్టీ ఆశించినట్లు మేయర్ సీట్లు దక్కుతాయో లేదో చూడాలి మరి.

# ఏపీలో స్థానిక ఎన్నికలు..
# చంద్రబాబు బాటలో జగన్!

కడప ఆగస్టు 31, వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేశారు. ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అటువంటి చోట నియోజకవర్గ ఇన్చార్జి లకు టికెట్లు ఇవ్వనని తేల్చి చెప్పారు. కానీ ఈ ప్రకటన వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. కచ్చితంగా ఈ ప్రకటనతో తెలుగుదేశం కూటమి ముందుగానే పావులు కదుపుతుంది. ముందుగా పులివెందుల నియోజకవర్గం పైనే ఫోకస్ పెడుతుంది. గత ఏడాది పులివెందుల జడ్పిటిసి స్థానం ఏ విధంగా పట్టుబట్టి గెలిచిందో.. కచ్చితంగా పులివెందుల మునిసిపాలిటీని సైతం అలాగే కైవసం చేసుకుంటుంది. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో ఒకరు మున్సిపల్ అభ్యర్థిగా వైసీపీ తరఫున బరిలో నిలుస్తారు. కానీ ఆ పార్టీకి కౌన్సిలర్ల అభ్యర్థులు మాత్రం దొరకరు. అంతలా ఉంటుంది టిడిపి వేట అక్కడ. ఇప్పటికే టిడిపి బృందం ఒకటి పులివెందులలో వాలిపోయింది. వారు వార్డుల్లో ఏకగ్రీవాలకు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయిపులివెందులలో ఏకగ్రీవాలు జరిగితే మాత్రం జగన్మోహన్ రెడ్డి నుంచి మరో ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఏకపక్షంగా గెలిచి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్థానం దక్కకపోతే మాత్రం జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా డిఫెన్స్ లో పడతారు. అయితే కీలక కూటమి నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో చాలా మున్సిపాలిటీలు ఏకగ్రీవాలు జరుగుతాయి. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. ఒకవేళ ఏకగ్రీవాలు జరిగి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఓటమి ఎదురైతే.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తారు. ఇది జరిగే పని అంటూ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.2021లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో ముందుగా పంచాయితీల ఎన్నికలు జరిగాయి. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. కుప్పం నియోజకవర్గంలో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మొత్తం మోహరించింది. ఎలాగైనా మున్సిపాలిటీ ని కైవసం చేసుకోవాలని చూసింది. అయినా సరే టిడిపి శ్రేణులు ప్రతిఘటించాయి. కానీ ఫలితం లేకపోయింది. పరిమిత వార్డులకే టిడిపి పరిమితం అయింది. అంతకుముందు పంచాయతీ ఎన్నికల్లో సైతం ప్రలోభాలతో, భయపెట్టి మరి వైసీపీ సానుభూతిపరులు గెలిచారు. కేవలం కుప్పం ఫలితాలతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. అందుకే తరువాత వచ్చిన మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలను బహిష్కరించారు చంద్రబాబు. ఇప్పుడు కూడా మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీకి అదే పరిస్థితి ఎదురైన మరుక్షణం.. తరువాత ఆ రెండు స్థానిక ఎన్నికలను జగన్మోహన్ రెడ్డి బహిష్కరిస్తారు. ఇది ఒక వ్యూహం అని తెలుస్తోంది. స్థానిక ఎన్నికలు బహిష్కరించిన చంద్రబాబు స్ట్రాటజీ అప్పట్లో చాలా విమర్శలకు తావిచ్చింది. కానీ సార్వత్రిక ఎన్నికల నాటికి ఆ ప్రయోగమే ఫలించింది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి సైతం అదే ఫార్ములాను అనుసరించనున్నారు.

# వైసీపీలో 'సజ్జల-బొత్స' కల్లోలం!



గుంటూరు, ఆగస్టు 31, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై బాంబు వేశారు విజయసాయిరెడ్డి. తనను నమ్మకద్రోహి అంటూ విమర్శించడానికి తట్టుకోలేక 2 పేజీల బహిరంగ లేఖను విడుదల చేశారు. ప్రధానంగా సజ్జల రామకృష్ణారెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. ఆయనకంటే ఇంకా నమ్మకద్రోహి ఎవరు ఉంటారు అంటూ.. పార్టీలో తనకు జరిగిన అన్యాయాన్ని, అవమానాలను ఏకరువు పెడుతూ తన ఆవేదనను బయటపెట్టారు. అయితే మధ్యలో ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి అంటూ పరోక్షంగా బొత్స సత్యనారాయణ ప్రస్తావన తీసుకొచ్చారు. త్వరలో పార్టీ మారబోతున్న ఓ మాజీ మంత్రి అంటూ అభివర్ణించారు. బొత్సతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డి తనపై కుట్ర చేసి.. ఉత్తరాంధ్ర సమన్వయకర్త పదవి నుంచి తొలగించారని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు రెండు విషయాల్లో క్లారిటీ ఇచ్చారు విజయసాయిరెడ్డి. సజ్జల రామకృష్ణారెడ్డి టిడిపి కోవర్టుగా పనిచేస్తున్నారని ఒకవైపు.. బొత్స సత్యనారాయణ పార్టీ మారబోతున్నారు అని క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు అంశాలు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన నింపుతున్నాయి.విజయసాయిరెడ్డి లాజిక్ తో కొట్టారు. నమ్మకద్రోహి అయి ఉంటే నాడు కాంగ్రెస్ పార్టీతో రాజీ పడే వాడినని.. జగన్మోహన్ రెడ్డితో కేసులు పడేవాడిని కాదు అంటూ.. పార్టీ ఏర్పాటుకు ముందు నుంచే తాను జగన్మోహన్ రెడ్డికి నమ్మిన బంటు అని చెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి పై ఒక్క ఛార్జ్ షీట్ దాఖలు కాని విషయాన్ని ప్రస్తావించి.. టిడిపి తో కుమ్మక్కు అయ్యారని చెప్పేందుకు ఇంతకంటే మంచి ఉదాహరణ ఏముంటుందని చెప్పే ప్రయత్నం చేశారు. దానిపై కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆలోచన మొదలైంది. సజ్జల రామకృష్ణారెడ్డి తీరు వల్ల పార్టీకి డ్యామేజ్ జరుగుతుందనే క్యాడర్ అభిప్రాయానికి మరింత బలం చేకూరింది.మరోవైపు బొత్స సత్యనారాయణ పార్టీ మారే అవకాశం ఉన్నట్లు ఇటీవల ప్రచారం నడిచింది. కుటుంబ అవసరాల రీత్యా ఆయన జనసేనలో చేరుతారన్న టాక్ కూడా ఉంది. కానీ ఇంతవరకు ఆ ప్రచారాన్ని ఖండించలేదు బొత్స. ఇప్పుడు విజయసాయిరెడ్డి ఆ ప్రస్తావన తీసుకొచ్చేసరికి ప్రాథమికంగా ఏదో జరిగిందన్న అనుమానం ఉంది. అయితే బొత్స కు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రాధాన్యత దృష్ట్యా ఆయన పార్టీకి గుడ్ బై చెప్పారని మెజారిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి. ఉత్త ప్రచారం అని తేల్చేసాయి. కానీ ఇప్పుడు విజయసాయిరెడ్డి బొత్స విషయంలో బాంబు పేల్చారు. ఆయన పార్టీ మారబోతున్నట్లు ప్రస్తావన తీసుకొచ్చారు. ఒకవైపు సజ్జల టిడిపి కోవర్టుగా పనిచేస్తున్నారని ఒకవైపు.. బొత్స పార్టీ మారబోతున్నారన్న విషయం ఒక వైపు.. వైసీపీలో కల్లోలం రేపుతోంది.

సజ్జల నన్ను కొట్టాడు

సోనియా గాంధీని ఎదిరించి పార్టీ పెట్టిన తర్వాత.. వైయస్ జగన్మోహన్ రెడ్డికి అన్ని తనై నడిపించారు విజయసాయిరెడ్డి. జగన్ కంపెనీలలోకి ప్రవహించిన పెట్టుబడులు.. ఆయన స్థాపించిన సంస్థలు.. సంపాదించిన ఆస్తులు.. వీటన్నిటిని పర్యవేక్షించారు విజయసాయిరెడ్డి. అప్పట్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు కేసులు పెట్టినప్పుడు.. కేంద్ర దర్యాప్తు సంస్థలకు దొరకకుండా జగన్ స్థాపించిన కంపెనీల వ్యవహారాలను.. లోగోట్టును బయటపడకుండా చూశారు విజయసాయిరెడ్డి.2019 ఎన్నికల్లో జగన్ గెలవడంలో షర్మిల ఎంతైతే పాత్ర పోషించారు.. అంతకుమించిన స్థాయి పాత్రను విజయసాయిరెడ్డి పోషించారు. నాడు రాజ్యసభ సభ్యుడిగా విజయ సాయి రెడ్డి ఉండేవారు. ఎప్పుడైతే సజ్జల రామకృష్ణారెడ్డి జగన్ కోటరీలో చేరిపోయారో అప్పుడే పరిస్థితి మారిపోయింది. విజయసాయి రెడ్డి ప్రభ మసకబారడం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలోనే విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి చేతిలో భౌతిక దాడికి గురయ్యారు. ఆ సమయంలో జగన్ పక్కనే ఉన్నప్పటికీ కనీసం మాట కూడా మాట్లాడలేదు. దీనికి తోడు అన్ని బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని తప్పించారు. దీంతో తట్టుకోలేక విజయసాయిరెడ్డి బయటికి వచ్చేసారు. పార్టీ ద్వారా సంక్రమించిన రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు.పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డి అసలు విషయాలను బయటపెడుతున్నారు.. మద్యం కుంభకోణం.. ఇతర అక్రమాలను ఆయన మీడియా ముందు ఉంచుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా విజయసాయిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. నాడు పార్టీలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను.. అవమానాలను ఆయన బయటపెట్టారు. 2022లో వైసీపీ ప్లీనరీలో అందరి ముందు విజయసాయి రెడ్డి పై సజ్జల రామకృష్ణారెడ్డి భౌతిక దాడి చేశారు. నాడు జగన్ ప్రత్యేక పాత్రకే పరిమితమయ్యారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. అన్ని బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని జగన్ తప్పించారు. అంతేకాదు నాటి సజ్జల కేవలం ఎమ్మెల్యేలు ఎంపీలకు మాత్రమే కాకుండా మంత్రులకు కూడా జగన్ అపాయింట్మెంట్ లభించకుండా చేశారట. అందువల్లే వైసీపీ ఓడిపోయిందట. ఇప్పుడు టిడిపి కూటమితో సజ్జల రాజీ పడ్డారట. అందువల్లే నమోదైన కేసులలో ఆయన పేరు మీద చార్జిషీట్ ఏర్పాటు చేయలేదట. అంతేకాదు సజ్జల వల్ల జగన్ తన కుటుంబానికి దూరమయ్యారట. ఒకవేళ 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటమి ఎదురైతే అది ముమ్మాటికి సజ్జల వల్లేనని విజయసాయి రెడ్డి ఆరోపించారు. మొత్తానికి విజయసాయిరెడ్డి మరోసారి వైసీపీలో ఉన్న అసలు వ్యవహారాలను బయట పెట్టడంతో.. ఇప్పుడు ఆ పార్టీ నేతలకు మాట్లాడే అవకాశం లేకుండా పోతుంది. సరిగా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వైసీపీలో జరుగుతున్న వ్యవహారాలను విజయసాయిరెడ్డి బయట పెట్టడంతో.. ఆ పార్టీకి ఉక్కపోత ఎదురవుతోంది.

# జొన్నగిరిలో వజ్రాల వేట

కర్నూలు ఆగస్టు 31, కర్నూలు జిల్లాలోని జొన్నగిరి ప్రాంతం వజ్రాల వేటకు ప్రసిద్ధి. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. ఇక్కడి ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వారు వజ్రాల కోసం పొలాలు, పరిసర ప్రాంతాల్లో వెతుకులాట ప్రారంభిస్తారు. ముఖ్యంగా భారీ వర్షాలు కురిసిన తర్వాత నేలపైకి కొట్టుకొచ్చే రాళ్లు, ఖనిజాల్లో వజ్రాలు దొరికే అవకాశం ఉందన్న నమ్మకంతో చాలామంది ఈ వేటకు వస్తుంటారు.జొన్నగిరి ప్రాంతంలో వర్షం కురిసిన తర్వాత పొలాల్లోని మట్టి కొట్టుకుపోయి, భూమి లోపలి పొరల్లో ఉన్న రాళ్లు బయటపడతాయి. దీంతో వజ్రాల కోసం వెతికేవారికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని స్థానికులు చెబుతుంటారు. వర్షం తగ్గిన వెంటనే కొందరు స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు పొలాల్లోకి వెళ్లి నేలను జల్లెడ పడతారు. మెరుస్తున్న రాళ్లు కనిపిస్తే వాటిని సేకరించి పరీక్షించుకుంటారు. జొన్నగిరి ప్రాంతంలో గతంలో వజ్రాలు లభించాయన్న వార్తలు తరచూ వెలువడ్డాయి. కొందరికి విలువైన రాళ్లు దొరికాయని ప్రచారం జరగడంతో వర్షాకాలంలో వజ్రాల వేటపై ఆసక్తి మరింత పెరుగుతోంది. అయితే ప్రతి మెరిసే రాయి వజ్రం కాదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా కనిపించే కొన్ని ఖనిజాలు కూడా వజ్రాల మాదిరిగా మెరుస్తుంటాయి. నిజంగా వజ్రమా కాదా అనేది నిపుణుల పరీక్షల ద్వారానే నిర్ధారించాల్సి ఉంటుంది.వజ్రం దొరికితే ఒక్కసారిగా తమ జీవితాలు మారిపోతాయన్న ఆశతో కొందరు వర్షం పడిన ప్రతిసారీ పొలాల్లోకి వెళ్తుంటారు. గంటల తరబడి నేలను పరిశీలిస్తూ రాళ్లను ఏరుకుంటారు. వర్షాకాలంలో జొన్నగిరి ప్రాంతంలో కనిపించే ఈ దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే వజ్రాల వేటకు వెళ్లేవారు స్థానిక నిబంధనలు, భూమి యజమానుల అనుమతులు, భద్రతా అంశాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. వర్షం పడితే జొన్నగిరిలో మొదలయ్యే ఈ వజ్రాల వేట.. అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నంగా మారుతోంది.

# నిమ్మ ధరలు... పైపైకి...

హైదరాబాద్, ఆగస్టు 31, పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు నిత్యావసర వస్తువుల ధరల భారం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే వంట నూనెలు, ఇతర నిత్యావసర వస్తువులు ధరలు భారీగా పెరగ్గా.. చక్కెర, ఉల్లిపాయల ధరలు కూడా పెరిగాయి.. తాజాగా.. ఈ బాటలో నిమ్మకాయ కూడా చేరింది. నిమ్మ ధరలుసైతం ఒక్కసారిగా పెరిగాయి.తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ మార్కెట్లో ఉల్లి, పంచదార ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో రోజువారీ కిరాణాల ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. గతంలో కిలో రూ.25 నుంచి రూ.35 మధ్య లభించిన ఉల్లిపాయలు.. ప్రస్తుతం.. కిలో రూ.55 నుంచి రూ.70 వరకు చేరింది. అలాగే చెక్కర ధర కూడా పెరిగింది. గతంలో కిలో చెక్కర రూ.45 నుంచి రూ.48 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో చెక్కర రూ. 65 నుంచి రూ. 70కి పెరిగింది. ఇదేబాటలో నిమ్మకాయ కూడా చేరింది. నిమ్మకాయ ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి.ఎకనామిక్స్ ఆన్‌లైన్ కోర్సులు ఎంచుకోవడంనిమ్మకాయల ధరలకు రెక్కలొచ్చాయి. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంట దిగుబడులు తగ్గడం, మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవడంతో ధరలు పెరిగాయి. ఏప్రిల్, మే నెలల్లో డజను ధర రూ. 100 పలికింది. జూన్, జులై నెలల్లో రూ.30 నుంచి రూ. 40వరకు చేరింది. అయితే, నాలుగైదు రోజుల నుంచి నిమ్మ ధర రికార్డు స్థాయిలో పెరగడమే కాకుండా ఏకంగా డజను రూ. 120కు చేరడంతో వినియోగదారులు బెంబెలెత్తుతున్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరగడంతో అల్లాడుతున్న వినియోగదారునికి ఆకాశాన్నంటుతున్న నిమ్మ ధరలు శరాఘాతంగా మారాయి.

# కేబినెట్ లోకి మహేష్ గౌడ్...



హైదరాబాద్, ఆగస్టు 31, మంత్రి కొండా సురేఖకు సంబంధించిన అంశంపై ఏఐసీసీ పెద్దలతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 3న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ప్రధానంగా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగించడం, మంత్రివర్గంలో విస్తృత మార్పులు చేయడం కోసం కావచ్చని కాంగ్రెస్ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే క్రమశిక్షణా కమిటీ నివేదిక.. ఏఐసీసీకి అందడంతో సెప్టెంబరు 3న జరిగే సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటారనే ప్రచారం కూడా జరుగుతోంది. అలాగే, టీపీసీసీ చీఫ్‌కు మంత్రి పదవి ఇస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో రాజకీయం మరింత వేడెక్కింది. ఓవైపు మంత్రి కొండా సురేఖ వ్యవహారం అధిష్ఠానం వద్దకు చేరడం, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో క్యాబినెట్ విస్తరణ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ వెళ్తున్నారని.. అధిష్ఠాం నుంచి వారికి పిలుపు వచ్చినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. విదేశీ పర్యటనలో ఉన్న ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి కేసీ వేణుగోపాల్ సెప్టెంబర్ 1న ఢిల్లీకి తిరిగి రానున్నారని, అనంతరం తెలంగాణ వ్యవహారాలపై దృష్టి సారించనున్నారని సమాచారం.

ఢిల్లీలో సెప్టెంబర్ 3న జరగనున్న చర్చల్లో కొండా సురేఖ వ్యవహారంతోపాటు క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా కీలక నిర్ణయం తీసుకుంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి కొండా సురేఖ వివాదానికి సంబంధించి ఇప్పటికే క్రమశిక్షణ కమిటీ నివేదిక ఏఐసీసీకి చేరింది. దీనిపై హైకమాండ్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ, సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షులను ఢిల్లీకి రప్పించడం సురేఖపై చర్యలు తీసుకోవడానికేనా? లేక మొత్తంగా క్యాబినెట్‌లో మార్పులు, చేర్పులు, పార్టీ వ్యవహారాలపై సమగ్ర చర్చ కోసమా? అన్న చర్చ జరుగుతోంది.ఒకవేళ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నది కూడా చర్చకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌ను క్యాబినెట్‌లోకి తీసుకోవాలన్న ప్రతిపాదనలు ముందు నుంచే ఉన్నాయి. కానీ, ఆయనకు మంత్రి పదవి ఇస్తే.. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరికి అవకాశం ఇస్తారే అనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో జరుగుతోంది. పీసీసీ అధ్యక్ష పదవి ఎస్టీ, బీసీల్లో ఒకరికి దక్కవచ్చని.. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. అంతేకాదు, ఇంకో మంత్రికి కూడా ఉద్వాసన ఉంటుందని, ఆ స్థానంలో మరొకరిని తీసుకుంటారనే ప్రచారంం కూడా ఉంది. ఇదే సమయంలో శాఖలను కూడా మార్చుతారని సమాచారం.

మాకో పదవి అంటున్న మరింత మంది

ఎన్నికలకు ముందు జూపల్లి కృష్ణారావు.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. వారికి ఆర్థిక బలం ఉంది కాబట్టి ఎన్నికల్లో గెలిచారు. అలా ఎన్నికల్లో గెలిచిన కొత్తవారు ఈసారి కాంగ్రెస్ పార్టీలో చాలామంది ఉన్నారు. కానీ వారందరినీ పక్కనపెట్టి కృష్ణారావుకు.. శ్రీనివాసరెడ్డికి మంత్రి పదవులు దక్కాయి. శ్రీనివాసరెడ్డి చేతిలో అత్యంత కీలకమైన రెవెన్యూ.. సమాచార పౌర సంబంధాల శాఖ ఉంది. కృష్ణారావు చేతిలో ఎక్సైజ్ శాఖ ఉంది. పార్టీలు మారి వచ్చిన వారికి టికెట్ ఇవ్వడమే కాకుండా.. చివరికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు కొద్దిరోజులుగా కాంగ్రెస్ పార్టీలో కొంతమంది ఎమ్మెల్యేలు అంతర్గతంగా చేస్తున్న ఆరోపణలు. ఇందులో నిజం లేకపోలేదు. కాకపోతే పార్టీ భారాన్ని మొత్తం భుజాన వేసుకొని నడిపించడం అంత ఈజీ కాదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వాతనే పార్టీ దూకుడు పెరిగింది. వేగం పెరిగింది. ఆయన పిసిసి అధ్యక్షుడు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. కెసిఆర్ కొట్టిన దెబ్బలకు ఇంకొక పార్టీ అయితే లేచేది కాదు. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జవసత్వాలు నింపి ఏకంగా పోటీలో నిలపాడు. అంతేకాదు కెసిఆర్ కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ నే అని నిరూపించాడు. బిజెపి గులాబీ పార్టీతో కలుస్తుంది అని ప్రచారం జరుగుతున్న వేళ.. ఎన్నికలను తనకు అనుకూలంగా మార్చుకొని.. విజయం సాధించేలా చేశాడు రేవంత్ రెడ్డి.అధికారంలోకి వచ్చిన తర్వాత చాలామంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరు మారింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డికి దక్కుతున్న గౌరవాన్ని చూసి చాలామంది అసూయ పడుతున్నారు. ఈ క్రమంలోనే తమకు మంత్రి పదవులు కావాలని డిమాండ్ చేస్తున్నారు. సహజంగానే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత తగాదాలు ఎక్కువగా ఉంటాయి. ఆ పార్టీలో వ్యక్తిగత ప్రజాస్వామ్యం కూడా అధికంగా ఉంటుంది. అందువల్లే నిత్యం పదవుల కోసం కొట్లాటలు జరుగుతూనే ఉంటాయి. కాంగ్రెస్ పార్టీలో ఇది కొత్తది కాకపోయినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇది ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి.. భారతీయ జనతా పార్టీకి ఆయుధంగా మారింది. రేవంత్ రెడ్డి బలమైన నాయకుడు కావడంతో.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతిని ఎగదోసి రేవంత్ రెడ్డిని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. అనిరుద్ రెడ్డి.. అద్దంకి దయాకర్.. ఇంకా కొంతమంది నాయకులు మంత్రి పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేశారు. అనేక రకాలుగా లాబీయింగ్ చేపట్టారు. చివరికి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఇంకా చాలామంది నాయకులు.. పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా రేవంత్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ కోరుకున్నట్టుగానే రేవంత్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అయితే ఇది ఆ నాయకులకు ఏమాత్రం లాభం చేకూర్చకపోగా.. కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనం కావడానికి కారణమవుతోంది. ఒకవేళ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడున్న పరిస్థితుల్లో బలహీనమైపోతే.. ఇక జన్మలో తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కాకముందే కొంతమంది ఎమ్మెల్యేలు పక్క చూపులు చూడటం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఆ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడమే ఇంతటి పరిస్థితికి కారణమైందని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ముంచుకుపోయింది లేదని.. ఎందుకైనా మంచిది రేవంత్ రెడ్డి వాళ్లతో మాట్లాడి.. సమస్యలు పరిష్కరిస్తేనే కాంగ్రెస్ పార్టీ ఈ ముసలం నుంచి బయటపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## కౌశిక్ రెడ్డిపై వేటు తప్పదా



హైదరాబాద్, ఆగస్టు 31, ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో జరిగిన గొడవ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సీటుపై చర్చకు దారితీస్తోంది. కడియం శ్రీహరితో వాగ్వాదం, అనుచిత సైగలు చేశారన్న ఆరోపణలతో స్పీకర్ ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారు. ఎథిక్స్ కమిటీ లేకుండానే..కౌశిక్‌రెడ్డి అంశాన్ని ఎథిక్స్ కమిటీకి ఫార్వర్డ్ చేయడమేంటంటూ బీఆర్ఎస్ క్వశ్చన్ చేస్తూ వచ్చింది. ఎథిక్స్ కమిటీ కౌశిక్‌రెడ్డి నుంచి వివరణ తీసుకుంటుందా.? మందలింపుతో సరిపెడుతుందా? లేక కఠిన చర్యలకు సిఫారసు చేస్తుందా.? అన్నది ఉత్కంఠగా మారింది. అయితే ఎథిక్స్ కమిటీ విచారణ జరిపి సిఫారసు చేయడం ఒక దశ. దానిపై స్పీకర్, సభ నిర్ణయం తీసుకోవడమనేది సెకండ్ ఎపిసోడ్. కాబట్టి ఇప్పుడే కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే పదవి ఉంటుందో.? ఊడుతుందో.? చెప్పలేం. కానీ.. వేటు పడితే ఏంటన్న చర్చ మాత్రం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది.ఒకవేళ వేటు వేసే సిచ్యువేషన్ ఉంటే..కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చినా..లేదా ఏదైనా చట్టపరమైన ప్రక్రియ ద్వారా హుజూరాబాద్ స్థానం ఖాళీ అయినా..అక్కడ మరోసారి ఉప ఎన్నిక తప్పదన్నదే ఇప్పుడు ఇంట్రస్టింగ్ పాయింట్. బీఆర్ఎస్ హయాంలో అక్కడ ఉప ఎన్నిక జరిగింది. ఇప్పుడు మరోసారి బైపోల్ వస్తే మాత్రం.. బీఆర్ఎస్, కాంగ్రెస్ బలాబలాల పరీక్షగా మారే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ ఎథిక్స్ అస్త్రంపై బీఆర్ఎస్ ఎదురుదాడి మొదలుపెట్టింది.కాంగ్రెస్ అంతర్గత పోరు నుంచి జనం దృష్టిని మరల్చేందుకే కౌశిక్‌రెడ్డి ఇష్యూను మరోసారి తెరపైకి తెచ్చారంటున్నారు బీఆర్ఎస్. రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉండగా..ఓ వైపు అధికార పార్టీ మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్..ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యాఖ్యల దుమారం నడుస్తుంటే..కౌశిక్‌రెడ్డి అంశంపై ఎథిక్స్ కమిటీ భేటీ కావడం పక్కా అటెన్షన్ డైవర్షన్ గేమే అంటోంది కారు పార్టీ. అంతేకాదు సీఎం సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన వ్యాఖ్యలు, ప్రవర్తనను కూడా కమిటీ ముందు ప్రస్తావిస్తామంటోంది బీఆర్ఎస్. కౌశిక్‌రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ కేవలం ఒక ఎమ్మెల్యే కేసుగా కాకుండా..రాజకీయ అంశంగా మార్చే ప్రయత్నం చేస్తోందన్న చర్చ సాగుతోంది.ఒకవేళ కౌశిక్‌రెడ్డిపై వేటు పడి..హుజూరాబాద్ ఉపఎన్నిక వస్తే..కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా మారనుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల తీర్పుగా బీఆర్ఎస్ ప్రచారం చేసే అవకాశం ఉంటుంది. మరోవైపు బీఆర్ఎస్‌కు కూడా తమ రాజకీయ బలం ఎంతో చూపించుకునే వేదికగా మారొచ్చు. ఎథిక్స్ కమిటీ దగ్గర మొదలైన వ్యవహారం..చివరికి హుజూరాబాద్ ఎన్నికల బరిలోకి వెళ్తుందా.? లేక అసెంబ్లీ హాల్ లోపలే సమసిపోతుందా అనేది సస్పెన్స్‌గా మారింది.అసెంబ్లీలో కౌశిక్‌రెడ్డి దూకుడు. ప్రభుత్వంపై వరుస విమర్శలు..వివాదాస్పద వ్యాఖ్యలు..సస్పెన్షన్లతో ఆయన ఇప్పటికే పేరు పలుసార్లు వార్తల్లోకి నిలిచారు. చర్యలు లేకపోతే..ఈ ఎపిసోడ్ అక్కడితో ముగిసినట్టే.స్ట్రిక్ట్ యాక్షన్‌కు ఎథిక్స్ కమిటీ సిఫారసు చేస్తే మాత్రం..కొత్త పొలిటికల్ ఫైట్ మొదలయ్యే ఛాన్స్ ఉంది. వేటు వేస్తే ఎమ్మెల్యే పదవిపై ప్రభావం చూపే పరిస్థితి వస్తే..హుజూరాబాద్‌లో ఉపఎన్నిక రావొచ్చు. అప్పుడు హుజురాబాద్ మళ్లీ తెలంగాణ రాజకీయాల హాట్ టాపిక్‌గా మారుతుందా.? బీఆర్ఎస్ మళ్లీ ఆ సీటును నిలబెట్టుకుంటుందా.? కాంగ్రెస్ గులాబీ కోటలో పాగా వేస్తోందా.? ఎథిక్స్ కమిటీ విచారణతో కౌశిక్‌రెడ్డి ఎపిసోడ్ ఏ మలుపు తిరుగుతుందోనన్నది సస్పెన్స్‌గా మారింది

## కళాశాల హాస్టల్స్ కు శంకుస్థాపన



హుస్నాబాద్ ఉమ్మాపూర్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల బాలుర ,బాలికల హాస్టల్స్ నూతన భవనాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. ఒక్కో హాస్టల్ కి 7.28 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 14.56 కోట్ల రూపాయల వ్యయంతో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ బాలుర ఒ బాలికల హాస్టల్ కి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వీసీ ఉమేష్ కుమార్ , రిజిస్ట్రార్ , ప్రిన్సిపల్ , క్లస్లర్ లు , మార్కెట్ కమిటీ చైర్మన్ లు , సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ సిటీలో మెట్రో అడుగులు...

## 833 స్థలాల స్వాధీనం



హైదరాబాద్, ఆగస్టు 31, హైదరాబాద్ పాతనగరం మెట్రో విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఊఒఖీఒ, ఊంఒఒ అదనపు ఎండీ బి.అజిత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దారుషిఫా నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. మొత్తం 888 ప్రభావిత ఆస్తుల్లో 833 ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన 55 ఆస్తుల్లో ఉన్న వారసత్వ, పురాతన భవనాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. విద్యుత్, నీటి పైపులు తదితర యుటిలిటీల తరలింపును, ఆస్తుల తొలగింపును వేగవంతం చేసి త్వరగా ఆర్వోడబ్ల్యూ అందుబాటులోకి తేవాలని సూచించారు.హైదరాబాద్ పాతనగరం మెట్రో రైలు విస్తరణ పనులనుమరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. మెట్రో కారిడార్ నిర్మాణానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి భూసేకరణ, ఆస్తుల తొలగింపు, యుటిలిటీల తరలింపు పనులను త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ( ఊఒఖీఒ ), హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ( ఊంఒఒ ) అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి.అజిత్‌రెడ్డి ఆదేశించారు. ఇవాళ ఆయన ఓల్డ్‌సిటీలో దారుషిఫా నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెట్రో రైల్ చీఫ్ ఇంజినీర్ ఎస్.భాస్కర్‌రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కారిడార్ అభివృద్ధికి మొత్తం 888 ప్రభావిత ఆస్తులను గుర్తించగా.. ఇప్పటివరకు 833 ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వివరించారు. మిగిలిన 55 ఆస్తులకు సంబంధించి వారసత్వ కట్టడాలు, పురాతన భవనాలు ఉండటంతో వాటి విషయంలో తీసుకుంటున్న చర్యలపై అజిత్‌రెడ్డి సమీక్షించారు. చారిత్రక నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా, మెట్రో పనులకు అవసరమైన మార్గాన్ని సిద్ధం చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలను పరిశీలించాలని సూచించారు. మెట్రో కారిడార్‌లో విద్యుత్ తీగలు, స్తంభాలు, వాటర్ వర్క్స్ పైప్‌లైన్లు తదితర యుటిలిటీలు పనులకు అడ్డంకిగా మారకుండా వాటిని సురక్షితంగా తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు ఎండీ ఆదేశించారు. భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో ప్రభావిత ఆస్తుల తొలగింపును కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.పాతనగరం మెట్రో పనులను వేగంగా పూర్తిచేసి స్థానిక ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యం అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని అజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో పనులకు స్థానిక ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, వారు తమవంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. కారిడార్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి త్వరితగతిన రైట్ ఆఫ్ వే అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. భూసేకరణలో ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు కృషి చేసిన రెవెన్యూ అధికారులను ఆయన అభినందించారు. త్వరలోనే మిగిలిన భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టును పట్టాలెక్కించాలని అన్నారు

## గుంతలో కూర్చొని నిరసన..

## వ్యక్తిని తొలగించిన పోలీసులు

హైదరాబాద్ ఇమ్లిబన్?పుట్లీబౌలి రహదారిపై దెబ్బతిన్న రోడ్డును నిరసిస్తూ ఓ వ్యక్తి భారీ గుంతలో కూర్చుని నిరసన వ్యక్తం చేసారు. దీంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారుడిని పక్కకు తీసుకుపోయారు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్నిసార్లు అధికారులను కలిసిన ఫలితం లేదని వాపోయారు.

# 25 ఇండస్ట్రియల్ పార్క్ లకు లైన్ క్లియర్

అనంతపురం ఆగస్టు 31, కేంద్రం భవ్య పథకం కింద దేశవ్యాప్తంగా పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. ఇందులో భాగంగా తొలి దశలో దేశవ్యాప్తంగా 20 పార్కుల అభివృద్ధికి దరఖాస్తులు ఆహ్వానించగా ఏపీఐఐసీ ఆరింటికి ప్రతిపాదనలు పలికింది. అయితే రెండు పార్కులకు మాత్రమే కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దాంతో రెండో దశలో 16 చోట్ల పార్కుల అభివృద్ధికి వీలుగా ఏపీఐఐసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ 22తో పాటు మరో మూడు పార్కులను కూడా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. దాని కోసమే ఇప్పుడు 25 పార్కులకు 20 ఎకరాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది.కూటమి ప్రభుత్వం పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త కళ సంతరించుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలైనా, కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలైనా.. అభివృద్ధి చర్యలైనా ఆంధ్రప్రదేశ్ వరకూ వస్తున్నాయి. ఏపీలోని అధికారిక కూటమి ప్రభుత్వంలో బీజేపీ కూడా భాగస్వామ్యం కావడంతో దేశ వ్యాప్తంగా భవ్య పథకం కింద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుల్లో ఏపీకి కూడా అవకాశం కల్పించారు.రాష్ట్రంలో 25 భారీ పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని ఏపీఐఐసీ సంకల్పించింది. మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ పథకాల కింద కేంద్ర నిధులను వినియోగించుకోవాలని భావిస్తోంది. భవ్య కింద 22 పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ 22తో పాటు రాష్ట్రంలో ఏర్పాటయ్యే భారీ ప్రాజెక్టులకు అనుసంధానంగా శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, అనకాపల్లి జిల్లాల్లో కొత్తగా పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీని కోసం ఇప్పటికే 12 వేల ఎకరాలు సేకరించింది. కొత్తగా జాబితాలో చేరిన మూడు పార్క్‌ల కోసం మరో 8 వేల ఎకరాల సేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.భవ్య పథకం కింద రూ. 33,600 కోట్లతో దేశ వ్యాప్తంగా వంద పార్కులు అభివృద్ధి చేయాలన్నది కేంద్రం ప్రతిపాదన. ఇందులో మొదటగా 20 పార్కుల అభివృద్ధికి దరఖాస్తులు ఆహ్వానించగా.. రాష్ట్రం నుంచి ఆరింటికి ఏపీఐఐసీ ప్రతిపాదనలు పంపింది. అందులో కేవలం రెండింటికి మాత్రం కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రెండో దశలో 80 పార్కుల కోసం కేంద్రం దరఖాస్తులు ఆహ్వానించగా.. ఈ సారి 16 చోట్ల పార్కుల అభివృద్ధికి వీలుగా ఏపీఐఐసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.ప్రస్తుతానికి పారిశ్రామిక పార్కులో మౌలిక సదుపాయాల కోసం ఎకరాకు రూ. కోటి చొప్పున కేంద్రం గ్రాంటుగా ఇస్తుంది. ఈ పథకం కింద పార్కుల అభివృద్ధికి 90 శాతం భూములు సేకరించాలన్న నిబంధన ఉండటంతో ఇప్పటికే ఏపీఐఐసీ 22 పార్కులకు 12 వేల ఎకరాలను సేకరించింది. ఈ 22తో పాటు మరో మూడు పార్కుల అభివృద్ధికి కూడా ఏపీఐఐసీ ప్రతిపాదనలు రూపొందించడం విశేషం. శ్రీకాకుళం జిల్లా మూలపేట, శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి, అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న మూడు పార్క్‌ల ద్వారా మరో 8 వేల ఎకరాలను పారిశ్రామిక అవసరాల కోసం అందుబాటులోకి తేవాలని ఏపీఐఐసీ భావిస్తోంది.

# 40 కోట్ల టెండర్ కు రెండున్నర కోట్ల అమ్యామ్యాలు...

హైదరాబాద్, ఆగస్టు 31, వడ్డించేవాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్న పర్వాలేదు. ఈ సామెతను గడిచిన కొన్ని సంవత్సరాలుగా మహిళ ఐఏఎస్ అధికారి నిజం చేసి చూపిస్తున్నారు. చూపించడమే కాదు దర్జాగా కోట్లను తన ఖాతాలో వేసుకుంటున్నారు. ఇదంతా కూడా వాట్సప్ కాల్ ద్వారా ఆమె చేసి చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ శాఖలో ఆ మహిళా అధికారి కీలకంగా ఉండేవారు. గతంలో ఆమె తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరుపొందిన జిల్లాకు కలెక్టర్ గా వ్యవహరించారు. ఆ తర్వాత ఆమె ఒక శాఖలో కీలక అధికారిగా పనిచేస్తున్నారు. ఈ శాఖలో రకరకాల అభివృద్ధి పనులు జరుగుతూ ఉంటాయి. గతంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక సంస్థకు ఆమె కాంట్రాక్టు కట్టబెట్టారు. ఏకంగా 40 కోట్ల టెండర్ ఆ సంస్థకు అందే విధంగా చూశారు. అప్పటినుంచి ఆ సంస్థ ఆధిపతులకు.. ఆ మహిళ ఐఏఎస్ అధికారికి ఫెవికాల్ సంబంధం ఏర్పడింది. ఆ అధికారికి.. కంపెనీకి మధ్య వ్యవహారాలు చక్కబెట్టడానికి ఒక ఏడి స్థాయి అధికారి పనిచేసేవారు. గులాబి పార్టీ.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో ఎవరు ఉన్నా సరే ఆ శాఖకు సంబంధించిన కాంట్రాక్ట్ మొత్తం ఆ కంపెనీకి దక్కుతుంది. పైగా ఎటువంటి నిబంధనలు పాటించే అవకాశం లేకుండానే ఆ మహిళా అధికారి ఆ సంస్థకు టెండర్ దక్కే విధంగా చూస్తుంటారు.ప్రభుత్వ మారినప్పటికీ.. అధికారులు మారినప్పటికీ ఆ మహిళ ఐఏఎస్ అధికారి మాత్రం ఆ శాఖలోనే ఉంటారు. పైగా ఆ కంపెనీకి మాత్రమే కాంట్రాక్ట్ దక్కే విధంగా చూస్తుంటారు. ఇలా కాంట్రాక్ట్ దక్కేలా చూసినందుకు ఆ కంపెనీ ఆ మహిళా అధికారికి ఏకంగా 2.5 కోట్లు చెల్లించినట్టు తెలుస్తోంది. రెండు విడతలుగా అది కూడా నగదు రూపంలో ఆ మహిళ అధికారికి ఆ కంపెనీ నిర్వాహకులు ఇచ్చినట్టు సమాచారం. అయితే ఇదంతా కూడా కేవలం వాట్సాప్ కాల్ ద్వారా జరిగిపోవడం మరింత విశేషం. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ. ఆ మహిళా అధికారి ఆ శాఖలో ఉంటుంటారు. ఆమెను బదిలీ చేసే సాహసం ఏ ప్రభుత్వం కూడా చేయదు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవినీతిని రూపుమాపడానికి ప్రయత్నాలు చేస్తోంది. అవినీతి అధికారులను అరెస్ట్ చేయిస్తుంది. వారి ఆస్తులను బయటపెడుతున్నది. అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నది. అయినప్పటికీ ఇటువంటి మహిళా అధికారులు ఏమాత్రం భయం లేకుండా సంపాదిస్తున్నారు అంటే వారి వెనుక బలమైన అండ ఉందని అర్థం. మరి ఇటువంటి అండలను ఏ విధంగా తొలగిస్తారు.. అవినీతి అధికారులను ఏ విధంగా శిక్షిస్తారు అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవాలని విశ్లేషకులు అంటున్నారు.

# కొండా, కోమటిరెడ్డికి గులాబీ భరోసా



హైదరాబాద్ ఆగస్టు 31 రేవంత్ రెడ్డి వచ్చేదాకా కాంగ్రెస్ పార్టీ సరైన సవాల్ కెసిఆర్ కు విసర లేకపోయింది. కెసిఆర్ కొడుతుంటే పడింది. కెసిఆర్ తిడుతుంటే పడింది. కెసిఆర్ తొక్కుతుంటే పాతాళం దాకా వెళ్ళిపోయింది. అంతేతప్ప కేసీఆర్ కు కౌంటర్ ఇచ్చే సాహసం కాంగ్రెస్ పార్టీ చేయలేకపోయింది.తెలంగాణ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రెండు పర్యాయాలు అధికారంలోకి రాలేకపోయింది అంటే ఆ పార్టీలో నాయకత్వ లోపం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చివరికి రేవంత్ రెడ్డి వచ్చేదాకా కాంగ్రెస్ పార్టీలో నిస్తేజం అలానే ఉందంటే.. ఆ పార్టీలో నాయకత్వం ఎంత దారుణంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత ఒకసారిగా పార్టీ పరిస్థితి మారిపోయింది. కెసిఆర్ కు సవాల్ కాదు.. కెసిఆర్ పీఠాన్ని పక్కకు జరిపి చూపించాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డికి బయట పల్లకి మోత ఉన్నప్పటికీ.. ఇంట్లో మాత్రం ఈగల మోత ఉంది. అదే అతడికి ఇప్పుడు ఇబ్బందికరంగా మారింది.మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటీ చేసినప్పుడు ఆయనకు వ్యతిరేకంగా గులాబీ మీడియా బీభత్సంగా కథనాలు ప్రసారం చేసింది. కేవలం బొగ్గు కాంట్రాక్టు కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపిలో చేరారని ఆరోపణలు చేసింది. ఆ విషయాన్ని ఎన్నికలకు ముందు విపరీతంగా ప్రచారం చేసింది. తద్వారా మునుగోడు ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ కమ్యూనిస్టుల సహాయంతో విజయం సాధించింది.నాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వ్యతిరేకంగా రాసిన నమస్తే తెలంగాణ.. వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేసిన టీ న్యూస్ కు ఇప్పుడు హఠాత్తుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గొప్పవాడిగా మారిపోయాడు. ఆ పత్రికలో.. ఆ చానల్లో రాజగోపాల్ రెడ్డికి విపరీతమైన ప్రయారిటీ లభిస్తుంది. దీనికి ప్రధాన కారణం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని అతడు పరోక్షంగా విమర్శిస్తూ ఉండడమే.. అందువల్లే ఆ పత్రికకు రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు అత్యంత ఆప్తుడిగా మారిపోయాడు. నమస్తే తెలంగాణ అంటే.. టీ న్యూస్ అంటే మరి ఏదో కాదు.. అవి పరోక్షంగా కేసీఆర్ మానస పుత్రికలు. కెసిఆర్ మానస పుత్రికల లాంటి మీడియాలో వార్తలు వచ్చాయంటే.. కచ్చితంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేసిఆర్ కు ఇప్పుడు అత్యంత ఆప్తుడు.ఆమధ్య సినీ నటుడు నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య విడాకుల విషయంలో కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు గులాబీ మీడియా విపరీతమైన ప్రయారిటీ ఇచ్చింది. సురేఖ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుంటూ కథనాలను పబ్లిష్ చేసింది. చివరికి కేటీఆర్ కూడా సురేఖ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. సురేఖ కుమార్తె ఇటీవల ముఖ్యమంత్రి మీద విమర్శలు చేయడంతో హఠాత్తుగా గులాబీ మీడియాకు కొండా సురేఖ బీసీ నాయకురాలుగా కనిపిస్తోంది. బీసీ నాయకురాలి మీద కుట్ర అంటూ వార్తలను పబ్లిష్ చేస్తోంది. ద్వంద్వ ప్రమాణాల గులాబీ పాత్రికేయాన్ని బయటపడుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ గులాబీ పార్టీ మీడియా సెల్ఫ్ కుక్ డ్ వార్తల మీద కాంగ్రెస్ శ్రేణులు కౌంటర్ ఇవ్వకపోవడం నిజంగా ఆ పార్టీ భావ దారిద్ర్యం..

## చదువు రాలేదని విద్యార్థి ఆత్మహత్య

రంగారెడ్డి మియాపూర్లో విషాదం జరిగింది. చదువు రావడం లేదనే మనస్తాపంతో పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు మల్లికార్జున (16) మియాపూర్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో తల్లి తండ్రులతో కలిసి ఉంటున్నాడు. తండ్రి పెయింటర్ గా పనిచేస్తున్నాడు. చదువు సరిగా రావడం లేదనే మనస్తాపంతో ఇంట్లో ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కుటుంసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# బాలికపై ఎమ్మెల్సీ దారుణం...

## బేగ్ పై చర్యకు దిగిన ఎంఐఎం పార్టీ



హైదరాబాద్, ఆగస్టు 31, ఇటీవల హిజాబ్ గురించి ఒక కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. దానిపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు.. ఇది మా గౌరవంతో కోర్టు ఆట ఆడుకోవడమేనని స్పష్టం చేశారు. కోర్టు తీర్పును తాము అంగీకరించబోమని వివరించారు. ఆడవాళ్ళ పట్ల గౌరవంగా ఉండాలని నీతి సూక్తులు చెప్పారు.పైకి ఎన్ని గొప్ప మాటలు చెప్పినప్పటికీ ఓవైసీ పార్టీలో ఆడవాళ్లపై జరుగుతున్న ఆకృత్యాలు వెలుగులోకి వస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. చివరికి ఆ పార్టీకి సంబంధించిన ఒక ఎమ్మెల్సీ ఒక బాలిక మీద వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. ఈ ఘటన వెలుగులోకి రావడంతో అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. ఎంఐఎంలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న మీర్జా రహమత్ బేగ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.. అత్తాపూర్ ప్రాంతంలో బేగ్ ఓ బాలిక మీద చేయకూడని పనిచేస్తుండగా కొందరు యువకులు పట్టుకున్నారు. తీవ్రంగా కొట్టారు. వీడియోలు కూడా తీశారు. ఈ విషయం ఓవైసీకి ముందే తెలుసని.. అందువల్లనే బేగ్ ను ఉమ్రా పంపించారు. వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యేసరికి ఎటువంటి కారణం చూపించకుండానే సస్పెండ్ చేశారు.. మీర్జా రహమత్ బేగ్ పై సస్పెన్షన్ పై ఓల్డ్ సిటీ జర్నలిస్టులు స్పందిస్తున్నారు. అందులో ప్రధానంగా ఓల్డ్ సిటీ జర్నలిస్టు సయ్యద్ అలీ కీలక వ్యాఖ్యలు చేశారు..” ఓవైసీ ఎటువంటి కారణం చూపించకుండానే తన పార్టీ ఎమ్మెల్సీని సస్పెండ్ చేశారు. దీని వెనక ఒక బలమైన కారణం ఉంది. ఆ ఎమ్మెల్సీ దారుణం చేశాడు. అందువల్లే ఓవైసీ సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీతి వాక్యాలు పైకి చెబుతారు. లోపల మాత్రం ఇటువంటి వ్యవహారాలకు పాల్పడుతుంటారని” సయ్యద్ సబ్దర్ అలీ వివరించారు.రహమత్ బేగ్ ను ఎంఐఎం పార్టీ బహిష్కరించింది. వెంటనే శాసనమండలి చైర్మన్ కు తన రాజీనామా సమర్పించాలని ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ అన్వర్ ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ అకృత్యాల గురించి హైదరాబాద్ సిటీ మొత్తం తెలియాలని.. అతడిని ఎంఐఎం నుంచి ఎందుకు బహిష్కరించారో ఓవైసీ తన నోటి ద్వారా చెప్పాలని.. ఈ కేసులో ఎంఐఎం ఎమ్మెల్యే.. ఎంఐఎం కార్పొరేటర్ కూడా ఉన్నారని.. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని.. ఓవైసీ ఏమో హిజాబ్ గురించి చెబుతుంటారని.. ఆడవాళ్ళతో గౌరవంగా ఉండాలని అంటారని.. వాళ్లేమో ఇలా ఆడవాళ్ళ మీద అసభ్యంగా ప్రవర్తిస్తుంటారని.. నా దగ్గర మొత్తం ఆధారాలు ఉన్నాయని.. ముందు ఉంచుతానని.. ఆడవాళ్ళ మీద వాళ్ళ పార్టీ నాయకులు చేస్తున్న అకృత్యాలను ఆయన చెప్పాలని హెచ్ వైసీ నాయకుడు సల్మాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తద్వారా ఈ పరిణామం ఎక్కడిదాకా దారి తీస్తుందో చూడాల్సి ఉంది. అయితే దీనిపై ఇప్పటివరకు పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు రాలేదు. ఒకవేళ కోర్టు సుమోటోగా తీసుకొని ఈ కేసును గనుక విచారణకు తీసుకుంటే.. అప్పుడు ఎంఐఎం ఎమ్మెల్సీ మీద కోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# 100 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టేడియం

హైదరాబాద్, ఆగస్టు 31,హైదరాబాద్ క్రీడా రంగంలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ స్టేడియంలో 1.32 లక్షలకుపైగా ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉండేలా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా ఉన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంతో పోటీ పడనుంది.ఈ భారీ స్టేడియాన్ని రంగారెడ్డి జిల్లాలోని ముచ్చెర్ల సమీపంలోని భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో హైదరాబాద్‌కు కీలక పట్టణ విస్తరణ కేంద్రంగా మారనున్న ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే ప్రణాళికల్లో భాగంగా ఈ స్టేడియాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారి మార్గాలతో అనుసంధానం ఉండేలా ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నారు. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభంగా చేరుకునే విధంగా కనెక్టివిటీని అభివృద్ధి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం.స్టేడియం నిర్మాణానికి సంబంధించిన పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్‌లో శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తుది తేదీ, నిర్మాణ సంస్థ, పూర్తి ప్రాజెక్ట్ షెడ్యూల్ వంటి అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ప్రభుత్వం భూమిని సమకూర్చనుండగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్మాణం, నిర్వహణకు నిధులు సమకూర్చే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ మోడల్‌పై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. క్రికెట్ స్టేడియంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.

భారీ అంతర్జాతీయ మ్యాచ్‌లు, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించగల సామర్థ్యంతో స్టేడియం ఏర్పడితే హైదరాబాద్‌కు క్రీడా పర్యాటకం, అంతర్జాతీయ ఈవెంట్ల పరంగా మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉంది.

# వైసీపీకి కొత్త శత్రువులు

విజయవాడ, ఆగస్టు 31, ఆస్తులు.. అంతస్తులు.. పదవులు.. వీటి కోసమే కదా పెద్దపెద్ద కుటుంబాలలో జరిగే కొట్లాటలు. డబ్బు తాత్కాలికమని తెలుసు. పదవులు శాశ్వతం కాదని తెలుసు. అయినప్పటికీ పెద్ద పెద్ద కుటుంబాల వాళ్ళు వాటికోసం పాకులాడటం.. పోరాటాలు సాగించడం.. చివరికి అయిన వాళ్ళ తో తగువులు పెట్టుకోవడం విశేషం.తెలుగు నాట రాజకీయ కుటుంబాలలో కుటుంబ సభ్యుల మధ్య తగువులు కొత్తకాదు. అధికారం కోసం.. ఆస్తుల కోసం.. ఇతర వ్యవహారాల కోసం తగువులు పెట్టుకొని దూరమైన కుటుంబాలు చాలా ఉన్నాయి. ఆ జాబితాలోకి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె కవిత.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల చేరిపోవడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వీరిద్దరి కూడా తమ సోదరులకు అత్యంత ఇష్టమైన సోదరీమణులు. జగన్ జైలో ఉన్నప్పుడు షర్మిల పాదయాత్ర చేశారు. ఒక రకంగా 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడానికి షర్మిల ముఖ్యపాత్ర పోషించారు. ఇక తెలంగాణ ఉద్యమంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితికి అనుబంధంగా తెలంగాణ జాగృతి అనే సంస్థను ఏర్పాటు చేశారు కల్వకుంట్ల కవిత. తన సోదరుడు కేటీఆర్ మీద ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేసినప్పుడు మొహమాటం లేకుండా ఖండించారు కవిత.. అయితే ఎంతో బలమైన బంధాన్ని కొనసాగించిన వీరిద్దరూ తమ సోదరులతో విభేదించడం ఆధునిక రాజకీయాలలో ఒక వైచిత్రి లాగా మారిపోయింది.ఇప్పటికీ కేటీఆర్ మీద కవిత విమర్శలు చేస్తూనే ఉన్నారు. జగన్ మీద కూడా షర్మిల ఆగ్రహం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. దీని వెనుక కారణాలు ఏమై ఉన్నప్పటికీ.. సొంత సోదరీమణులు రాజకీయ ప్రత్యర్థులుగా మారి విమర్శలు చేయడం ఒక రకంగా కేటీఆర్ కు.. జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందే.ఫ్యూచర్లో అటు షర్మిల.. ఇటు కవిత తమ సోదరులకు ఇలాగే వైరి వర్గం లాగా ఉంటారా.. లేదా కలిసిపోతారా.. రక్తసంబంధం లో ఇటువంటి వివరాలు సర్వసాధారణమని చాటి చెబుతారా.. ఈ ప్రశ్నలకు అవును అని సమాధానం చెప్పారు ఓ సిద్ధాంతి. పెద్ద పెద్ద కుటుంబాలలో ఇటువంటి గొడవలు సాధారణమని.. అవి తాత్కాలికమైనవి మాత్రమేనని.. అవి దీర్ఘకాలం సాగే అవకాశం లేదని ఆయన కొట్టి పారేశారు. అంతేకాదు ఇటువంటి గొడవలు జరిగిన తర్వాత వ్యక్తుల మధ్య ప్రేమలు పెరిగిపోతాయని.. ఒక దశలో ద్వేషాన్ని.. కోపాన్ని పక్కన పెట్టి కలిసి పోతారని ఆయన గుర్తు చేశారు. ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడిన మాటలను ఆ సిద్ధాంతి ప్రస్తావించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఒకవేళ కేటీఆర్ కనుక విదేశాలలో కాకుండా ఇక్కడే ఉండి ఉంటే కచ్చితంగా కవిత రాఖీ కడతారని.. కానీ ఆయన విదేశాలకు వెళ్లడం వల్లే కవిత ఇబ్బంది పడుతున్నారని.. దీన్నిబట్టి ఈ గొడవలు శాశ్వతం కాదని.. తాత్కాలికం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన చెబుతున్నారు. ఒకవేళ ఆయన చెప్పినట్టుగా కవిత.. షర్మిల గనుక చేస్తే రెండు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనమైన పరిణామంగానే గుర్తుండిపోతుంది

# మీడియా మొఘల్ కి కష్టాలు...

ముంబై, ఆగస్టు 31, జీ, ఎస్సెల్ గ్రూప్ సంస్థల ఫౌండర్ సుభాష్ చంద్ర దివాలా తీశారు. తన వద్ద రూపాయి కూడా లేదని అంటున్నారు. ఆయన సాధారణ బిజినెస్ మెన్ కాదు. మరి ఎలా దివాలా తీశారు..? భారతీయ బిజినెస్ ప్రపంచంలో సుభాష్ చంద్ర ప్రయాణం ఒక అద్భుతమైన రోలర్‌కోస్టర్ రైడ్ లాంటిది. 1969లో 17 ఏళ్ల వయసులో కుటుంబం ఎదుర్కొన్న రూ. 3.5 లక్షల అప్పుల భారంతో చదువు ఆపేసిన ఆయన, శూన్యం నుంచి వేల కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించారు. 1992లో దూరదర్శన్ మాత్రమే ఉన్న కాలంలో, భారతదేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ శాటిలైట్ ఛానెల్ జీ టీవీ ను ప్రారంభించి భారత మీడియా మొఘల్ గా అవతరించారు. ఎస్సెల్ ప్యాకేజింగ్, ఎస్సెల్ వరల్డ్ అమ్యూజ్‌మెంట్ పార్క్ , జీ మీడియా ద్వారా ఆయన బహుముఖ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించారు.అయితే, ఆయన సాధించిన అపారమైన విజయం వెనుక అపరిమితమైన అప్పులు అనే బిజినెస్ ప్రమాదం పొంచి ఉండిపోయింది. మీడియా రంగంలో విజయం సాధించిన తర్వాత, సుభాష్ చంద్ర తన వ్యాపారాన్ని మౌలిక సదుపాయాల , ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు, సోలార్ పవర్, రోడ్లు, డిష్ టీవీ విస్తరణ , డిజిటల్ నెట్‌వర్క్‌ల వైపు విస్తరించారు. ఎస్సెల్ గ్రూప్ ద్వారా భారీస్థాయి ప్రాజెక్టుల కోసం బ్యాంకుల నుంచి, మ్యూచువల్ ఫండ్స్ నుంచి వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకున్నారు.ఈ అప్పులే ఆయన సామ్రాజ్యానికి మొదటి గొడ్డలిపెట్టుగా మారాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , సోలార్ ప్రాజెక్టులలో అనుకున్నంత ఆదాయం రాకపోవడం, ఊహించని రీతిలో ప్రాజెక్టులు ఆలస్యం కావడం వల్ల గ్రూప్ తీవ్ర నగదు కొరత లో కూరుకుపోయింది. ప్రాజెక్టుల నుంచి వచ్చే రాబడితో అప్పుల వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు, తాను తీసుకున్న రుణాలకు సుభాష్ చంద్ర తన సొంత జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లను ఈక్విటీగా తాకట్టు పెట్టడం అతిపెద్ద వ్యూహాత్మక పొరపాటైందిఅప్పులు తీర్చలేకపోవడంతో 2019 నుంచి రుణదాతలు తాకట్టులో ఉన్న జీ టీవీ షేర్లను విక్రయించడం ప్రారంభించారు. దీంతో ఎస్సెల్ గ్రూప్ తన ప్రధాన వ్యాపారమైన జీ టీవీలో మెజారిటీ వాటాను కోల్పోవలసి వచ్చింది. వందల కోట్ల అప్పులు తీర్చేందుకు ఆయన డిష్ టీవీ, పవర్ ప్లాంట్లు, మీడియా వాటాలను విక్రయించాల్సి వచ్చింది. అయినప్పటికీ, దాదాపు రూ. 22,000 కోట్లకు పైగా రుణాలకు సంబంధించి వ్యక్తిగత పూచీకత్తులు ఇవ్వడంతో నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ లో ఆయనపై వ్యక్తిగత దివాలా ప్రక్రియలు ప్రారంభమయ్యాయి. సొంత వ్యాపారాలు మినహా ఇతర ప్రమాదకర రంగాల్లోకి అప్పులతో అడుగుపెట్టడం, వ్యక్తిగత పూచీకత్తులతో షేర్లను తాకట్టు పెట్టడం ఏ స్థాయిలో ఉన్న వ్యాపారవేత్తనైనా ఎలా కోలుకోలేని దెబ్బతీస్తుందనే దానికి సుభాష్ చంద్ర ప్రయాణం ఒక నిదర్శనం.

# ఖమ్మంలో అరుదైన తైటా గుడ్లగూబ ప్రత్యక్షం



ఖమ్మం సోమారం గ్రామంలో అరుదైన తైటా గుడ్లగూబ కనిపించింది. అవుల ప్రవీణ్ ఇంటి సమీపంలో గాయాలతో కనిపించిన గుడ్లగూబ ఎగరలేకపోయింది. అటవీ అధికారులు గుడ్లగూబను గుర్తించారు. చికిత్స అనంతరం సురక్షిత ప్రాంతంలో విడిచిపెట్టేందుకు చర్యలు చేపట్టారు. ఈ గుడ్లూబను చూడడానికి స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు.

# అద్దె భవనానికి ఇక స్వస్తి..!

### మార్కెట్ యార్డులోకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
### 17 ఏళ్ల నిరీక్షణకు తెర.. సెప్టెంబర్ 3న ప్రారంభోత్సవం

**వేములవాడ, ప్రజాబలం ప్రతినిధి, ఆగస్టు 31**:వేములవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కొత్త చిరునామా ఖరారైంది. సుమారు రెండు దశాబ్దాలుగా ఓల్డ్ అర్బన్ కాలనీలో అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇక మార్కెట్ యార్డులో కొలువుదీరనుంది. నూతన భవనంలో కార్యాలయ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతుండగా, సెప్టెంబర్ 3న ప్రారంభోత్సవానికి అధికారులు సిద్ధమవుతున్నారు.తుది దశకు చేరిన పనులు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయంలో అవసరమైన మౌలిక వసతుల





పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కార్యాలయ గదుల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్, రికార్డుల భద్రత తదితర ఏర్పాట్లను పూర్తి చేసే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు.

ప్రజలకు అందుబాటులో మెరుగైన వసతులు రిజిస్ట్రేషన్ పనుల కోసం ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆశ్రయిస్తుంటారు. ఇన్నాళ్లు అద్దె భవనంలో పరిమిత స్థలంలో కార్యాలయ కార్యకలాపాలు కొనసాగడంతో ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొనేవారు. నూతన భవనంలోకి కార్యాలయం మారడంతో విశాలమైన వాతావరణంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.దాదాపు 17 ఏళ్లుగా అద్దె భవనంలో కొనసాగిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నూతన భవనంలోకి మారుతుండటంతో ప్రజలు, సిబ్బందిలో ఆసక్తి నెలకొంది. సెప్టెంబర్ 3న జరిగే ప్రారంభోత్సవంతో మార్కెట్ యార్డులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సేవలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి.

# ఇండియా, చైనా రష్యా.....

ముంబై, ఆగస్టు 31, ఇండియా అంటే చాలు చైనా తన కళ్ళల్లో నిప్పులు పోసుకుంటుంది. మన సరిహద్దులను ఆక్రమిస్తూ ఉంటుంది. మన దేశ సైనికుల మీద నిబంధనలు అతిక్రమించి దాడులకు ఉసిగొలుపుతూ ఉంటుంది.. అటువంటి చైనా ఒక్కసారిగా మన మాట విని తన ఆర్మీని వెనక్కి తీసుకుందిచైనా దేశంలో ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులను అక్కడి ప్రభుత్వం తొలగించింది. దీని వెనక భౌగోళికమైన రాజకీయ కారణాలు ఉన్నాయి. చైనా దేశంలో అత్యున్నత సైనిక కమాండ్ బాడీ అయిన సెంట్రల్ మిలిటరీ కమిషన్ నుంచి గ్యాంగ్ యుగాజియా.. లియో జనీల్ అనే ఇద్దరు సీనియర్ జనరల్స్ ను తొలగించింది. చైనాలో కొంతమంది అవినీతిపరులైన అధికారులు అమెరికా ప్రేరేపిత కుట్రలో భాగంగా భారత్, చైనా, భారత్ పాకిస్తాన్ మధ్య విభేదాలను సృష్టించాలని ప్రయత్నించారు. రష్యా, ఉక్రెయిన్, ఇరాన్ వంటి అంతర్జాతీయ సంక్షోభాల నుంచి ప్రపంచదృష్టిని మళ్లించడానికి ఈ ప్రయత్నం జరిగింది.. ఈ పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించిన భారత్ వెంటనే అప్రమత్తమైంది.. భారత జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ చైనాలో.. భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ రష్యాలో పర్యటించారు. మన దేశానికి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను పకడ్బందీ ఆధారాలతో ఆయా దేశాల నాయకత్వాలకు వివరించారు. దీనివల్ల చైనా వాస్తవ పరిస్థితి తెలుసుకుని.. సైనిక అధికారులను విధుల నుంచి తొలగించింది. చైనా అధ్యక్షుడు తన సొంత మార్గాల ద్వారా ఈ విషయాలను ధృవీకరించుకున్నారు. ఆ తర్వాత ఆ అధికారులను తొలగించారు.. అంతేకాదు భారత సరిహద్దుల్లో మోహరించిన చైనా ఆర్మీని వెనక్కి పంపించారు.కొద్దిరోజులుగా భారత సరిహద్దులో చైనా తన ఆర్మీని మోహరించింది. వారి కదలికలను పెంచింది. ఇది మన దేశ ప్రభుత్వానికి ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా తెలిసింది. వాస్తవానికి గాల్వన్ లోయలో జరిగిన ఘటన తర్వాత భారత సైన్యం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నది. అలాగాని చైనాతో గిల్లి కజ్జాలు పెట్టుకోవడం లేదు. అయితే చైనా గెలికి వాసన చూసే రకం. పైగా కొంతమంది అవినీతిపరులైన అధికారులు ఆ దేశ ఆర్మీలో ఉండడంతో.. భారతదేశాన్ని కవ్వించే విధంగా చేస్తున్నారు. ఇది మన దేశ ఇంటెలిజెన్స్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. దీని వెనుక ఏదో కుట్ర దాగి ఉందని గుర్తించి లోతుగా తవ్వడం మొదలుపెట్టింది. దీని వెనక అమెరికా అమెరికా ఉన్నట్టు గుర్తించి.. ఈ విషయాలను చైనా.. ఇతర దేశాల దృష్టికి తీసుకెళ్ళింది. దీంతో అమెరికా అసలు రంగు బయటపడింది. మరి దీనిపై అమెరికా ఏవిధంగా చర్యలు తీసుకుంటుంది.. అమెరికా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే జరిగిందా.. లేకుంటే ఎవరైనా అధికారుల అత్యుత్సాహం వల్ల జరిగిందా అనేది విచారణలో తేలుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ చైనాతో జరగబోయే ముప్పును ముందుగానే ఊహించిన భారత్.. దానికి పరిష్కార మార్గాన్ని అన్వేషించింది.

చివరికి అమెరికా కంటిని అమెరికా చేతితోనే పొడి పించింది. అంతేకాదు సరిహద్దుల్లో భారీగా మోహరించిన చైనా సైనికులను చైనా ప్రభుత్వమే వెనక్కి పంపించే విధంగా చేసింది. మొత్తానికి భారత్ తనకు ఎదురు కాబోతున్న ముప్పును అత్యంత చాకచక్యంగా పరిష్కరించుకుంది.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై కాంగ్రెస్పై రాంచందర్రావు విమర్శలు



హైదరాబాద్ తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలతో డిగ్రీ కాలేజీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బీజేపీ నేత ఎన్. రాంచందర్రావు అన్నారు. ఏళ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో కాలేజీలు సిబ్బంది జీతాలు, రోజువారీ ఖర్చులు భరించలేకపోతున్నాయని తెలిపారు. బకాయిలను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 1000 రోజుల ప్రజా పాలనకు ఘన స్వాగతం

### రామగుండంలో అభివృద్ధి ప్రస్థానానికి వేడుక : నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్



**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు -31, ప్రజాబలం ప్రతినిధి:** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల కోసం ప్రజల భాగస్వామ్యంతో సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రామగుండం అభివృద్ధి ప్రదాత రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిధిగా పాల్గొంటారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి, పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు సంక్షేమ పథకాలు, విద్యా, వైద్య రంగాల బలోపేతం వంటి అనేక కార్యక్రమాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

లి మాట ఇచ్చాం -- నిలబెట్టుకుంటున్నాం...

ప్రజల కోసం పాలిస్తున్నాం -- తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలనకు ఘనంగా స్వాగతం పలుకుదాం అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన భారీ ర్యాలీ స్థానిక ప్రధాన చౌరస్తా నుండి 1000 మందితో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

### ఘన స్వాగతం పలికిన కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్పీ మహేష్ బి. గీతే



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, ఆగస్టు 31 (ప్రజాబలం):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి దర్శనార్థం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం వేములవాడకు విచ్చేశారు.

ఈ సందర్భంగా భీమేశ్వర సదన్ వసతి గృహానికి చేరుకున్న చైర్మన్‌కు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపీఎస్, ఆలయ డీఈవో నవీన్ కుమార్ పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అధికారులు, జిల్లా యంత్రాంగం చైర్మన్‌కు స్వాగతం పలికి పలు ఏర్పాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు అరుణ్, రాజేందర్, శివసాయి, పీఆర్వో పెరిక శ్రీనివాస్తో పాటు ఆలయ ఉద్యోగులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం ఉదయం శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నట్లు ఆలయ పీఆర్వో పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మేడిపల్లిలో నలుగురు దొంగల హల్ చల్

మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధిలోని పీర్జాదిగూడ బీపీఎం గ్రీన్ల్యాండ్స్ కాలనీలో అర్ధరాత్రి నలుగురు దొంగలు సంచరించారు. కాలనీలో చాలాసేపు తిరుగుతూ చోరీకి విఫలయత్నం చేశారు. మొదట ఓ ఇంట్లోకి ప్రవేశించిన దొంగలకు అక్కడ ఏమీ లభించకపోవడంతో పక్కనే ఉన్న మరో ఇంట్లోకి గోడ దూకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన మహిళ గట్టిగా కేకలు వేయడంతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. నలుగురు అనుమానితులు కాలనీలో సంచరిస్తూ చోరీకి యత్నించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఘటనపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు.

# వైయస్ జగన్ పరిపాలనలో బలవంతపు మత మార్పిడులు

## ప్రొఫెసర్ జోసఫ్ మోసిగంటి, చైర్మన్, జేబిఏసి



విజయవాడ ఆగస్ట్ 31; ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బలవంతపు మతమార్పిడులు గురించి మాట్లాడిన మాటలు సత్యమని, జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ చైర్మన్ ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి తెలిపారు, నిజముగా బైబిల్ ఫాలో అయ్యే పాస్టర్స్ ఎవరు బలవంత మతమార్పిడులు చేయరు, ఏసుప్రభు గురించిన శుభవార్త మాత్రమే చెప్పవలసి ఉంటుంది గానీ, భార్యని గాని, కుటుంబస్తులను గాని, పిల్లలను గాని బలవంతంగా మతం మార్చడాన్ని బైబిల్ అనుమతించదు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో, పదవులు కోసం మతమార్పిడి జరిగింది అన్నది వాస్తవం, క్రైస్తవులకు ఉన్న, కో ఆప్టెడ్ ఎంపీటీసీ, జెడ్పిటిసి, క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్స్ వంటి పదవుల ను క్రైస్తవేతరులకు మతం మార్చి కట్టబెట్టారు, ఈ విషయాన్ని ఆనాటి వైసీపీ ప్రభుత్వానికి, వైసీపీ నాయకులకు క్రైస్తవ సమాజం చెప్పిన పట్టించుకోలేదని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని క్రైస్తవ సమాజమంతా జగన్ మావాడు, క్రైస్తవ సమాజానికి న్యాయం చేస్తాడు అనుకుని, తన రెడ్డి సామాజిక వర్గం సపోర్ట్ చేసిన దానికంటే కూడా 99 శాతం ఓట్లు వేస్తే, క్రైస్తవుడనని ధైర్యంగా చెప్పుకోలేని జగన్ , క్రైస్తవ ముద్ర పడకూడదని, క్రైస్తవ సమాజానికి ఘోరమైన అన్యాయం చేశారని అన్నారు. సుమారు 12 వేల ఎయిడెడ్ స్కూల్స్ క్లోజ్ చేశారు, పాస్టర్స్ ఒకసారి మ్యారేజ్ లైసెన్స్ తీసుకుంటే, జీవితకాలం ఉండేదాన్ని, మూడు సంవత్సరాల కాలవ్యవధికి కుదించారు, క్రిస్టియన్ కార్పొరేషన్ కి, నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు, కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులు కోసం, క్రైస్తవులుగా మారిన వారిని కూడా షెడ్యూల్ కులాల వారీగా చూపించారు, ఒక్క ఎమ్మెల్సీ గాని, రాజ్యసభ ఎంపీ నామినేటెడ్ పోస్టులను క్రైస్తవులకు కేటాయించలేదు, చర్చి ల మీద గాని, క్రైస్తవుల మీద గాని జరిగిన దాడుల మీద విచారణ జరిపించి, న్యాయం చేయలేదు, ఇప్పుడు సైతం ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పటికిని, క్రైస్తవుల యొక్క సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వం దృష్టికి ఒక వాయిస్ వినిపించటం లేదు, క్రైస్తవ సమాజం ఇది గ్రహించాలి, క్రైస్తవులకు జగన్మోహన్ రెడ్డి సహాయం చేశాడనే విధంగా, మీడియా తో చెప్పించి, 25 శాతం ఉన్న క్రైస్తవ సమాజాన్ని జగన్మోహన్ రెడ్డి వైపు తిప్పుకోవాలని చూస్తున్నాడని,ఈ ట్రాప్ లో ప్రభుత్వ పెద్దలు గానీ, తెలుగుదేశం పార్టీ నాయకులు గానీ, మీడియా గానీ పడవద్దని జోసెఫ్ విజ్ఞప్తి చేశారు. బైబిల్ ప్రకారం ఎవరు నాయకులుగా ఎన్నికైతే వారి కొరకు మేము నిరంతరము ప్రార్థించాలి, ఎవరు క్రైస్తవ సమాజానికి మేలు చేస్తే వారి పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలి, ముఖ్యమంత్రి చంద్రబాబు క్రైస్తవులకు న్యాయం చేస్తే, తప్పకుండా కూటమి ప్రభుత్వం పట్ల రాష్ట్ర క్రైస్తవ సమాజం కృతజ్ఞత కలిగి ఉంటుంది, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి మేలు చేసింది, కానీ క్రైస్తవ సమాజానికి ఉన్న కొద్ది నామినేటెడ్ పోస్టులు ఇంకా భర్తీ చేయలేదు, అలాగే స్థానిక సంస్థలలో క్రైస్తవ మైనారిటీలకు ఉన్న కోఆప్టేడ్ నామినేటెడ్ పోస్టులు క్రైస్తవులకే ఇవ్వాలని జోసెఫ్ కోరారు.

# అవసరానికి మించి మందులు కొనిపిస్తున్న మందుల దుకాణాలు

## (హెచ్.ప్రతాప్)

వైద్యుడు మూడు రోజుల మందు రాశాడు. మందుల దుకాణానికి వెళ్తే మాత్రం సమాధానం ఒక్కటే---“మొత్తం పట్టీ(స్ట్రిప్) కొనాలి!” హైదరాబాద్‌లో ఎంతోమంది రోగులకు ఎదురవుతున్న ఈ అనుభవం ఇప్పుడు ఒక సాధారణ అసౌకర్యాన్ని దాటి, వినియోగదారుల హక్కుకు సంబంధించిన ప్రశ్నగా మారుతోంది. అవసరమైనన్ని మాత్రలకే డబ్బు చెల్లించాలనుకునే రోగి, అవసరానికి మించిన మందులను ఎందుకు కొనాలి?

చూడటానికి ఇది చిన్న సమస్యే అనిపించవచ్చు. కానీ ప్రతిరోజూ వేలాది మంది ఎదుర్కొంటున్నప్పుడు దాని ప్రభావం పెద్దదే. ముఖ్యంగా తక్కువ ఆదాయ కుటుంబాలకు కొద్ది రోజుల చికిత్స కోసం మొత్తం మందుల పట్టీ కొనడం అదనపు భారం. వైద్యుడు మందు మార్చినా, చికిత్సను మధ్యలో నిలిపివేయాల్సి వచ్చినా, మిగిలిన మాత్రలు చివరకు ఉపయోగం లేకుండా పోతాయి. ఇలా ఒక్కో ఇంట్లో మిగిలే కొద్దిమాత్రలు కలిస్తే దేశవ్యాప్తంగా వృథా అయ్యే ఔషధాల పరిమాణం ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు.

ఇక్కడ రోగిని తప్పుపట్టలేం. మందుల దుకాణదారుడినీ పూర్తిగా నిందించలేం. అసలు సమస్య ప్యాకేజింగ్ విధానం, నియంత్రణ నిబంధనలు, సరఫరా వ్యవస్థ మధ్య ఏర్పడిన అంతరం.

కేంద్ర ఔషధాల సంప్రదింపుల కమిటీ సూచించినట్లుగా, వైద్యుడు ఎంత మందు సూచిస్తే అంతే పరిమాణంలో అందించడం వినియోగదారుడికి న్యాయం చేస్తుంది. అయితే మందుల పట్టీని కత్తిరించి విడిగా మాత్రలు విక్రయించడంపై ఔషధ విక్రేతలకు కొన్ని సమంజసమైన అభ్యంతరాలు ఉన్నాయి. పట్టీపై ముద్రించే తయారీ సంఖ్య, తయారీ తేదీ, గడువు తేదీ వంటి వివరాలు విడి మాత్రకు అందుబాటులో లేకపోతే, ఆ మందు ఎక్కడి నుంచి వచ్చింది, ఎప్పటివరకు ఉపయోగించాలి అన్నది గుర్తించడం కష్టమవుతుంది. ఔషధ భద్రత విషయంలో ఈ అంశాన్ని విస్మరించలేం. అయితే భద్రత పేరుతో రోగి అవసరానికి మించి మందు కొనాల్సిన పరిస్థితి కూడా శాశ్వత పరిష్కారం కాదు. పరిష్కారం రెండు వైపుల మధ్య ఘర్షణలో లేదు; వ్యవస్థను మార్చడంలో ఉంది.

మూడు, ఐదు, ఏడు మాత్రల వంటి చిన్న పరిమాణాల్లో ఔషధాలను తయారు చేసేలా సంస్థలను ప్రోత్సహించాలి. ప్రతి చిన్న ప్యాకెట్‌పైనా తయారీ సంఖ్య, గడువు తేదీ వంటి వివరాలు స్పష్టంగా కనిపించేలా కొత్త ప్యాకేజింగ్ సాంకేతికతను తీసుకురావాలి. అవసరమైతే ప్రతి మాత్రను గుర్తించగలిగే సంకేత వ్యవస్థను అభివృద్ధి చేయాలి. విడి మాత్రల విక్రయానికి స్పష్టమైన చట్టపరమైన మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు, మిగిలిపోయిన మందుల విషయంలో తయారీదారులు, పంపిణీదారులు, విక్రేతల బాధ్యతలను కూడా స్పష్టంగా నిర్దేశించాలి.

మరో ముఖ్యమైన అంశం---చిన్న మందుల దుకాణదారుడిపై మొత్తం బాధ్యతను మోపకూడదు. విడి మాత్రలను లెక్కించడం, నమోదు చేయడం, నిల్వ చేయడం వంటి అదనపు పనికి తగిన వాణిజ్య ప్రోత్సాహం ఇవ్వాలి. అదే సమయంలో తయారీదారులు చిన్న పరిమాణాల ప్యాకేజీలను విస్తృతంగా అందుబాటులోకి తెస్తే ఈ సమస్య సహజంగానే తగ్గుతుంది.

మందుల విషయంలో ఒక సూత్రం స్పష్టంగా ఉండాలి: రోగికి అవసరమైనది మందు; అదనపు పట్టీ కాదు. ఔషధ భద్రతను కాపాడుతూనే, అవసరమైన పరిమాణంలోనే మందు కొనుగోలు చేసే అవకాశం కల్పించడం మంచి ఆరోగ్య వ్యవస్థకు గుర్తు.

రోగి వైద్యుడి సూచనను పాటిస్తున్నప్పుడు, వ్యవస్థ కూడా రోగి అవసరాన్ని గౌరవించాలి. “మూడు మాత్రలు కావాలి” అన్న చోట “పది తప్పనిసరి” అనే సమాధానం మారే సమయం వచ్చింది.

# ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన

హుస్నాబాద్ ఉమ్మాపూర్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల బాలుర ,బాలికల హాస్టల్స్ నూతన భవనాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు.ఒక్కో హాస్టల్ కి 7.28 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 14.56 కోట్ల రూపాయల వ్యయంతో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ బాలుర ఒ బాలికల హాస్టల్ కి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వీసీ ఉమేష్ కుమార్ , రిజిస్ట్రార్ , ప్రిన్సిపల్ , కౌన్సిలర్ లు , మార్కెట్ కమిటీ చైర్మన్ లు , సర్పంచ్ లు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ కి ఏదైనా యూనివర్సిటీ వస్తె బాగుండు అనే మాట వ్యక్తం చేశారు.. అప్పుడు వెంటనే హుస్నాబాద్ కి ఇంజినీరింగ్ కాలేజీ కావాలని ప్రతిపాదనలు చేశాం. పెద్దపల్లి కీ ముఖ్యమంత్రి వచ్చినప్పుడు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కి ఎల్ఎల్బి , ఎల్ఎల్ఎం, ఫార్మసీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ అడగగానే ముఖ్యమంత్రి గారు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు.ముఖ్యమంత్రి ప్రకటించిన కాలేజీ లను పట్టుదలతో మంజూరు చేసుకున్నామని అన్నారు.కేబినెట్ లో ఇంజనీరింగ్ కాలేజీ అప్రూవల్ చేసుకొని, స్థలం అప్రూవల్ చేసుకొని భవనాలకు నిధులు మంజూరు చేసుకున్నాం. ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేసుకున్నాం. ఇప్పుడు హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేసుకున్నాం. మొదటి సంవత్సరంలో 240 మంది విద్యార్థులకు 60 మంది చేరితే సైకిళ్లు ,ల్యాప్ టాప్స్ అందించాం. మంచి నాణ్యమైన విద్య ప్రమాణాలు అందించడం కోసం రాజకీయ జోక్యం లేకుండా చూసుకున్నాం. ఇప్పుడు సెకండ్ ఇయర్స్ లో 120 మంది చేరారు. ఐటీ లో జీరో ఉంటే 175 కి చేరింది.. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్స్ లు తీసుకొస్తాం. వచ్చే విద్యా సంవత్సరం లోపు స్ట్రెంత్ ఫుల్ అవుతుంది. ఇప్పటికే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నాం. ఈరోజు భవనాలకు శంకుస్థాపన చేసుకున్నాం. కాలేజీ హాస్టల్ లోనే లైబ్రరీ పెట్టిస్తాం.. విద్యార్థులు బాగా చదువుకోవాలి మీకు ఏ సమస్య ఉన్నా స్థానిక ఎమ్మెల్యే గా కాకుండా మీకు గార్డియన్ గా ఉంటా.. త్వరలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల కు రెండు బస్సులు రాబోతున్నాయి.

# వెస్సో ‘మహిళా సాధికారత’ కార్యక్రమం




హైద్రాబాద్ ఆగస్ట్ 31: తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, వంగలపూడి గ్రామానికి చెందిన చిక్కాల శివరామకృష్ణ (46) చేతివృత్తి కళాకారుడు. ఆయన తన భార్య వెంకట సత్యవతి (39), కుమారుడు రాజేష్ (20) లతో కలిసి జీవిస్తున్నారు. దురదృష్టవశాత్తు, గ్యాంగ్రీన్ కారణంగా ఏర్పడిన సమస్యలతో ఇటీవల శివరామకృష్ణ రెండు కాళ్లను కోల్పోయారు. ప్రస్తుతం ఆయన మంచానికే పరిమితమై, తన వృత్తిని కొనసాగించేందుకు బయటకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో కుటుంబాన్ని పోషించేందుకు ఆదాయం సంపాదించే పరిస్థితి ఆయనకు లేకుండా పోయింది.

ఈ పరిస్థితుల్లో, రాజమహేంద్రవరానికి చెందిన సామాజిక కార్యకర్త పాలవలస బాబ్జీ పరిచయం ద్వారా వెంకట సత్యవతి వెస్సో ను సంప్రదించి, ఇంటి వద్దనే పచ్చళ్ల/ పొడుల తయారీ వంటి చిన్న వ్యాపారం ప్రారంభించేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వారి కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న వెస్సో ట్రస్టీలు వెంకట సత్యవతికి రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తంతో ఆమె ఇంటి నుండే చిన్న స్థాయిలో పచ్చళ్ల వ్యాపారాన్ని ప్రారంభించి, కొంత ఆదాయం సంపాదించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. మహిళకు ఆర్థిక స్వావలంబన కల్పించడం ద్వారా ఆదాయం లేని కుటుంబానికి అండగా నిలవడమే వెస్సో మహిళా సాధికారత కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు తెలిపారు.

# సెప్టెంబర్ 5 న కవి రచయిత ఎన్వీ రఘువీరప్రతాప్ కు జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవం



హైద్రాబాద్ ఆగస్ట్ 31; భారత్ వికాస్ పరిషత్,సంతోష్ నగర్ వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆద్వర్యం లో కవి రచయిత ఎన్వీ రఘువీరప్రతాప్ కు సెప్టెంబర్ 5 న జీవన సాఫల్య పురస్కార సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భారత్ వికాస్ పరిషత్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

5 వ తేదీ సాయంత్రం 6.గం. లకు సంతోష్ నగర్, యాదగిరి థియేటర్ వెనుక మారు మారుతీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్ (లైబ్రరీ హాల్ ) లో జరిగే ఈ పురస్కార సన్మాన సభాకార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

# విప్లవకారుల ఐక్యతే కామ్రేడ్ రామచంద్రన్ కు నిజమైన నివాళి

## విప్లవకారుల ఐక్యతే కామ్రేడ్ రామచంద్రన్ కు నిజమైన నివాళి

హైద్రాబాద్ ఆగస్ట్ 31; విప్లవకారుల ఐక్యతే కామ్రేడ్ రామచంద్రన్ కు నిజమైన నివాళి అని సిపిఎంఎల్ రామచంద్రన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మల్లేపల్లి ప్రభాకర్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ రామచంద్రన్ 18 వ వర్ధంతి సభ కామ్రేడ్ నకిరేకంటి చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా కామ్రేడ్ మల్లేపల్లి ప్రభాకర్ సిపిఎంఎల్ రామచంద్రన్ కేంద్ర కమిటీ కార్యదర్శి హాజరై మాట్లాడుతూ



భారత విప్లవోద్యమం అంటేనే భూమి భుక్తి విముక్తి పెట్టి చాకిరి నిర్మూలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం అది 1969 పశ్చిమబెంగాల్ డార్జిలింగ్ జిల్లాలో నక్సల్ వరి అనే గ్రామంలో పురుడు పోసుకున్న విప్లవం అది 14 రాష్ట్రాలకు విస్తరించి నక్సల్బర్ వసంతమేగా గర్జనగా పేరుగాయించుకుంది దాని స్థాపనలో ఒకరైనటువంటి కామ్రేడ్ రామచంద్రన్ కేరళలో కొల్లం గోడు గ్రామములో పుట్టి పెరిగిన తను వృత్తిరీత్యా మహారాష్ట్రలోని ముంబై నగరంలో మురికివాడలో నివసిస్తున్న ప్రజలతో కలిసి జీవించి వారి హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు చేసిన రాంచంద్రన్ ముంబై ఎయిర్పోర్టులో చిన్న ఉద్యోగ చేరి ఎయిర్పోర్టులో యూనియన్ను పెట్టి కార్మికులను సంఘటితం చేసి యూనియన్ను స్థాపించారు అక్కడి ప్రభుత్వం కామ్రేడ్ రామచంద్రన్న ప్రభుత్వం నుండి తొలగించింది అప్పటినుండి రామచంద్రన్ బలమైన విప్లవ పార్టీని స్థాపన లక్ష్యంగా పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారు కామ్రేడ్ సి పి చనిపోయిన తదనంతరం జనశక్తి పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు తను జీవితంలో ఈ ప్రజలే నాకు పిల్లలుగా భావించి ఈ ప్రజల కోసమే నా జీవితం అని చనిపోయేంతవరకు పెళ్లి కూడా చేసుకొని విప్లవోద్యంలో ఏకైక నాయకుడిగా నిలిచారు భారతదేశం నుండి సామ్రాజ్యవాదాన్ని తుది ముప్పించడానికి అఖిలభారత ప్రజా పోరాటాల వేదిక నిర్మించి ఆ ఉద్యమాన్ని లక్ష మందితో రాజమండ్రిలో సభతో ప్రజా ఉద్యమాన్ని ప్రభుత్వాలకు ఒక బలమైన ఉద్యమాన్ని దిశ దశ నిర్మించారు విప్లవకారుల ఐక్యతతో విప్లవాన్ని విజయవంతం చేయాలని కలలుగన్న ఏకైక వ్యక్తి కామ్రేడ్ రామచంద్రన్ విప్లవకారుల ఐక్యతే కామ్రేడ్ రామచంద్ర అన్నకు నిజమైన నివాళిగా భావించాలన రాష్ట్ర కార్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్ అన్నారు ఈ సభకు ప్రజాసంఘాల నాయకులురైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుద్ధపల్లి సుధాకర్ ఏఐఎఫ్ టు యు రాష్ట్ర కార్యదర్శి ఎల్లుట్ల మల్లేష్ పిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంపంగి పద్మక్క రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు

# రజాకార్ల వైపా గిరిజన ఆడబిడ్డల వైపా

## - మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు

మహేశ్వరం గిరిజన బిడ్డ శిరీషపై జరిగిన దారుణ ఘటనలో నిందితుడు శానా ఉల్లా ఖాన్ను ఎన్కౌంటర్ చేయాలి. బీజేపీ అనుమానించినట్టుగానే పోస్టుమార్టం నివేదికలో శిరీషపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారణ అయిందని సమాచారం. ఇంతటి దారుణ ఘటనపై సంఘటన జరిగిన ప్రాంత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదు? గిరిజన మహిళా మంత్రి సీతక్క ఎందుకు స్పందించడం లేదని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ప్రశ్నించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రజాకార్ల వారసుల వైపా? లేక గిరిజన బిడ్డ శిరీష వైపా? ఒక్కసారి స్పష్టంగా చెప్పాలి. అలాగే, శానా ఉల్లా ఖాన్ రోహింగ్యా ముస్లిం అనే అనుమానాలు ఉన్నాయి. ఈ అనుమానాలపై పోలీసులు వెంటనే సమగ్ర దర్యాప్తు చేసి, అతని గుర్తింపు, పౌరసత్వ వివరాలను ప్రజలకు స్పష్టం చేయాలి.శిరీషకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని అయన అన్నారు.

ప్రజాబలం ప్రత్యేక కథనం

# వెయ్యి రోజుల ప్రజాపాలన..

## సంక్షేమం నుంచి ప్రపంచస్థాయి తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్1వ తేదీ నాటికి విజయవంతంగా 1000 రోజుల మైలురాయిని చేరుకుంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని చేరుకుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మించడం, సంక్షేమాన్ని విస్తరించడం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేయడం, రైతులు--మహిళలు--యువతకు భరోసా కల్పించడం, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకురావడం, భవిష్యత్తు తెలంగాణకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు నిర్మించడంలో ఈ వెయ్యి రోజుల పాలన చరిత్రలో కొత్త అధ్యాయాన్ని నమోదు చుఏసింది.

### ఆర్థిక ప్రగతి -- బలపడుతున్న తెలంగాణ

2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరింది. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే దాదాపు 91 శాతం అధికం.

సంక్షేమాన్ని కొనసాగిస్తూనే పెట్టుబడులు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, సాంకేతిక రంగాల విస్తరణతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు.

రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో సాధించిన సమష్టి ప్రగతి.

### రైతన్నకు అండ.. వ్యవసాయంలో తెలంగాణ నంబర్--1

దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ. 25 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు రుణభారం నుంచి విముక్తి.

రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం. ఒకే విడతలో 9 రోజుల్లో దాదాపు రూ.9 వేల కోట్ల జమ.

సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, రైతు బీమాతో నిరంతర భరోసా.

గడిచిన 32 నెలల కాలానికి సంబంధించిన లెక్కల ప్రకారం వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.68 లక్షల కోట్ల వ్యయం.

వరి సాగు, ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్--1గా తెలంగాణ. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి కొత్త రికార్డు.

కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం రాజీలేని పోరాటం.

యూరియా కొరత వంటి క్లిష్ట పరిస్థితులను అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించిన రైతన్నలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

### మహిళా సాధికారతలో కొత్త అధ్యాయం

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం. 335 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు; మహిళలకు దాదాపు రూ.11 వేల కోట్ల ప్రయాణ వ్యయం ఆదా.




### గృహజ్యోతి కింద 53 లక్షలకుపైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు. 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్.

రాష్ట్రంలోని 4.54 లక్షల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలు. రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ.

పాఠశాల యూనిఫాంలు, చీరల తయారీ నుంచి పెట్రోలు బంకులు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వరకు మహిళా సంఘాలకు కొత్త వ్యాపార అవకాశాలు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మహిళలను తెలంగాణ ఆర్థిక ప్రగతిలో కీలక భాగస్వాములుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం.

### ఆహార భద్రత -- ప్రతి పేద కుటుంబానికి భరోసా

ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డుల జారీ.

దాదాపు 3.38 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత.

రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీతో దేశానికి కొత్త నమూనాగా తెలంగాణ.

ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సులభంగా మార్చేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

సామాజిక భద్రతను మరింత విస్తరిస్తూ కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు.

మొత్తం 43 లక్షలకుపైగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులకు సామాజిక భద్రతా పింఛన్లు.

### ఇందిరమ్మ ఇండ్లు -- పేదవాడి సొంతింటి కలకు భరోసా

తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం. అర్హమైన ప్రతి కుటుంబానికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం.

గిరిజనులు, చెంచులు, అత్యంత వెనుకబడిన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం.

హైదరాబాద్ క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇండ్ల టవర్ల నిర్మాణానికి భారీ ప్రణాళిక.

సామాజిక న్యాయంలో చారిత్రాత్మక నిర్ణయాలు

రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించి కులాల వారీ సామాజిక స్థితిగతుల వెల్లడి.

సుప్రీంకోర్టు తీర్పు అనంతరం 59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి, ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన దేశంలోని తొలి రాష్ట్రంగా తెలంగాణ.

బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు శాసనసభ ఆమోదం.

12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణతో దాదాపు కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం.

గిగ్ కార్మికులకు చట్టబద్ధ గుర్తింపు, సంక్షేమ బోర్డు, సామాజిక భద్రత కల్పించే ప్రత్యేక చట్టం.

### విద్యలో సంస్కరణలు.. ప్రభుత్వ బడులకు కొత్త రూపం

కేంద్ర ప్రభుత్వం ప్రకటించే పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి పురోగతి.

ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. 105 స్కూళ్ల మంజూరు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు; తెలంగాణ పబ్లిక్ స్కూళ్లతో ప్రభుత్వ విద్యకు కొత్త రూపం.

ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు 22 లక్షలకుపైగా విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం. రూ.720 కోట్ల కేటాయింపు.

సంక్షేమ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 212 శాతం పెంపు.

మెగా డీఎస్సీ ద్వారా 10,006 మంది ఉపాధ్యాయుల నియామకం.

దాదాపు 11 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్ల కేటాయింపు.

### యువతకు ఉద్యోగాలు -- నైపుణ్యాలకు కొత్త వేదిక

ప్రజా ప్రభుత్వ తొలి వెయ్యి రోజుల్లో 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు. గ్రూప్--1 నుంచి డీఎస్సీ వరకు కీలక నియామకాల పూర్తి.

టీజీపీఎస్సీ ద్వారా మరో 456 పోస్టులు, పోలీసు నియామక బోర్డు ద్వారా 7,437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో 1,190 మంది శిక్షణ పూర్తి చేయగా 838 మందికి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు.

65 ప్రభుత్వ ఐటీఐలు, 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దడం.

యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌తో క్రీడా రంగానికి కొత్త దిశ.

### వైద్య రంగంలో భారీ విస్తరణ -- సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు అండ

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు.

గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో 2,000 పడకల నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం.

సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు.

తొమ్మిది కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు; మరో 17 కాలేజీల నిర్మాణం.

నిమ్స్‌లో 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల మైలురాయి.

2023 డిసెంబర్ 7 నుంచి 2026 ఆగస్టు 12 వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5,18,186 మందికి రూ.2,526.12 కోట్ల సాయం.

సీఎంఆర్ఎఫ్ వైద్య రీయింబర్స్‌మెంట్ ద్వారా 4,78,789 మంది పేద రోగులకు రూ.1,635.34 కోట్లు; 39,712 మందికి రూ.798.41 కోట్ల ఎల్ఓసీలు.

### ఆహార కల్తీపై ఉక్కుపాదం -- కొత్తగా టీజీ సేఫ్

ఆహార కల్తీపై తనిఖీలు, శాంపిల్ పరీక్షలు, కఠిన చర్యలు.

ఆహార కల్తీ, డ్రగ్స్ ముప్పును సమగ్రంగా ఎదుర్కొనేందుకు కొత్తగా టీజీ సేఫ్ సంస్థ ఏర్పాటు.

ఆహార కల్తీ నియంత్రణ, డ్రగ్స్ నియంత్రణను ఒకే వ్యవస్థ కిందకు తీసుకువచ్చి లీగల్, ల్యాబొరేటరీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలతో బలోపేతం.

ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిపై విస్తృత దాడులు, కఠిన చట్టపరమైన చర్యలు.




### డ్రగ్స్‌పై రాజీలేని పోరాటం -- విద్యాసంస్థలకూ బాధ్యత

డ్రగ్స్‌పై ఈగల్ వ్యవస్థ ద్వారా ప్రత్యేక పోరాటం. సైబర్ నేరాలు, మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక పోలీసింగ్.

పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో యాంటీ డ్రగ్ అండ్ సేఫ్టీ కమిటీలు తప్పనిసరి చేసే దిశగా చర్యలు.

ప్రతి విద్యాసంస్థలో క్యాంపస్ కోఆర్డినేటర్లు, స్పాటర్ల ఏర్పాటు; విద్యార్థుల్లో అనుమానాస్పద ప్రవర్తనా మార్పులను గుర్తించి విద్యాశాఖ, పోలీసులకు సమాచారం.

విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేసే విద్యాసంస్థలపై గుర్తింపు సస్పెన్షన్ వరకు చర్యలు.

### ట్రాఫిక్, రోడ్డు భద్రతకు ప్రత్యేక వ్యవస్థ

పట్టణాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, హైవేలు--ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలను తగ్గించేందుకు కొత్తగా టీజీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో.

పట్టణ ట్రాఫిక్ నిర్వహణ, హైవే పెట్రోలింగ్, ప్రమాదాల నివారణకు అవసరమైన నిధులు, ఆధునిక సదుపాయాలతో ప్రత్యేక వ్యవస్థ.

ప్రజలకు సాఫీగా, సురక్షితంగా ప్రయాణం అందించడం ప్రధాన లక్ష్యం.

### ప్రజల వద్దకే పాలన -- మండల స్థాయికి ప్రజావాణి

రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి విజయవంతమైన నేపథ్యంలో ప్రజల సమస్యలను వారి మండలంలోనే పరిష్కరించేలా అన్ని ఎంపీడీవో కార్యాలయాలకు మండల ప్రజావాణి విస్తరణ.

ప్రతి సోమవారం మండల స్థాయి అధికారులంతా ఒకేచోట అందుబాటులో ఉండి అర్జీల పరిష్కారం. చిన్న సమస్యల కోసం ప్రజలు జిల్లా, రాష్ట్ర స్థాయికి వెళ్లాల్సిన అవసరం తగ్గింపు.

త్వరలో ఆన్‌లైన్ ప్రజావాణి పోర్టల్. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచైనా ఆన్‌లైన్‌లో అర్జీల నమోదు.

అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక డాష్‌బోర్డు. ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి నిరంతర పర్యవేక్షణ.

99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో 12,758 గ్రామసభలు, 3,175 వార్డుసభల నిర్వహణ.

### భూ పరిపాలన -- ఉద్యోగులకు భరోసా -- డిజిటల్ గవర్నెన్స్

భూ భారతి చట్టం, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు. 3.76 లక్షల కొత్త పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ.

ప్రభుత్వ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందించేలా ఆర్థిక క్రమశిక్షణ.

కొన్నేళ్లుగా పేరుకుపోయిన రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల్లో వంద రోజుల్లో రూ.600 కోట్ల చెల్లింపు.

### ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు ఎంప్లాయీ హెల్త్ స్కీమ్.

ప్రభుత్వ ఆదాయం పెంచడం నుంచి సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడికి చేర్చడం వరకు కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులు, అధికారులకు ప్రత్యేక అభినందనలు.

36 సచివాలయ శాఖల్లో 100 శాతం ఈ-ఆఫీస్.

దేశంలో తొలి పూర్తిస్థాయి డిజిటల్ కేబినెట్. వాట్సాప్‌లో 581కిపైగా ప్రభుత్వ సేవలు.

ఆదాయ లీకేజీలకు చెక్ -- ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు

ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదారి పట్టకుండా విజిలెన్స్, పౌరసరఫరాల శాఖల్లో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ఏర్పాటు.

పౌరసరఫరాలు, మైన్స్ అండ్ మినరల్స్, జీఎస్టీ తదితర రంగాల్లో ఆదాయ నష్టాలు, ఎగవేతలను గుర్తించి అరికట్టే ప్రత్యేక చర్యలు.

రాష్ట్ర ఆదాయాన్ని పెంచి అదే వనరులను ప్రజా సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్న ప్రభుత్వ లక్ష్యం.

ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు

హైదరాబాద్ చుట్టూ దాదాపు 360 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్డు.

రాష్ట్రవ్యాప్తంగా 6,092 కిలోమీటర్ల హ్యామ్ రోడ్ల ప్రణాళిక.

హైదరాబాద్ మెట్రో రెండో దశలో ఏడు కారిడార్లతో 122.9 కిలోమీటర్ల విస్తరణ.

మామునూరు విమానాశ్రయం, ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధి.

మూసీ పునరుజ్జీవనంలో 55 కిలోమీటర్ల సమగ్ర అభివృద్ధి; 39 కొత్త ఎస్టీపీలు.

గోదావరి నుంచి 2.5 టీఎంసీల స్వచ్ఛమైన నీటిని మూసీకి తరలించే ప్రణాళిక.

పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ

బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్‌లో కీలక రంగాల్లో తెలంగాణ టాప్ అచీవర్.

### టీజీ-ఐపాస్ ద్వారా రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు.

టీజీఐఐసీ భూముల్లో రూ.92,281 కోట్ల పెట్టుబడులు; 78 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలకు మార్గం.

నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీతో రూ.73,360 కోట్ల పెట్టుబడులు, 3.5 లక్షల ఉద్యోగ అవకాశాల లక్ష్యం.

తెలంగాణపై విశ్వాసంతో పెట్టుబడులు పెడుతున్న దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృతజ్ఞతలు.

### ఐటీ -- ఏఐ -- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లలో దూసుకెళ్తున్న తెలంగాణ

2025-26లో తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లు. 12.14 లక్షల ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు.

హైదరాబాద్‌లో 355కిపైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు. 2026లోనే మరో 40 కొత్త కేంద్రాలు హైదరాబాద్‌ను ఎంచుకోవడం.

డేటా సెంటర్లు, క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో దేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న గమ్యస్థానాల్లో తెలంగాణ.

అమెజాన్ నుంచి తెలంగాణకు అదనంగా 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి.

దేశంలో తొలి స్టేట్ ఏఐ డేటా ఎక్స్ఛేంజ్--టీజీడెక్స్ ఏర్పాటు.

### పర్యాటకం -- తెలంగాణ సంస్కృతికి కొత్త గుర్తింపు

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలి సమగ్ర టూరిజం పాలసీ--2025.

ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యం పెట్టుకోగా తొలి ఏడాదిలోనే రూ.23,174 కోట్ల పెట్టుబడులు.

### యువ టూరిజం క్లబ్‌ల ఏర్పాటులో తెలంగాణ దేశంలో నంబర్--1.

'జయ జయహే తెలంగాణ' గీతానికి అధికారిక గౌరవం. తెలంగాణ తల్లి విగ్రహాల ఆవిష్కరణ. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సముచిత గౌరవం కల్పించేందుకు ప్రత్యేక కమిటీ.

తెలంగాణ రైజింగ్--2047.. వెయ్యి రోజుల తర్వాత మరింత పెద్ద లక్ష్యం

వెయ్యి రోజుల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి వేసిన పునాదులపై భవిష్యత్తు తెలంగాణ నిర్మాణం.

2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యం.

### క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి వలయాలతో హైదరాబాద్ నుంచి గ్రామీణ తెలంగాణ వరకు సమగ్ర అభివృద్ధి.

భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్-జీరో స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే ప్రణాళిక.

ఏఐ సిటీ, డేటా సెంటర్లు, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీతో భవిష్యత్తు తెలంగాణకు బలమైన పునాదులు.



## చిన్నారుల మృతదేహాలను చూసి కన్నీటి పర్యంతమై, బాధిత కుటుంబానికి 20,000 ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 31**మంగపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన మాలోతు స్వాతి-యాకూబ్ దంపతులు రాఖీ పండుగ సందర్భంగా ములుగు మండలం గణేష్ లాల్ గ్రామంలోని తమ పుట్టింటికి వచ్చారు.

ఈ క్రమంలో వారి కుమారులు మాలోత్ వినయ్, రాజేష్‌లు చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందారు. అన్నదమ్ములిద్దరూ మరణించిన విషాదకర ఘటన తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు

చిన్నారుల మృతదేహాలను చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురైన లక్ష్మణ్ బాబు కన్నీటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ తన వంతుగా ?20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మృతి చెందిన పిల్లల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ, కుడుముల లక్ష్మీనారాయణ, కాకులమర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్ గౌడ్, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, తుక్కాని శ్రీనివాస్, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, పప్పు వెంకట్ రెడ్డి, ఎండి కుర్బాన్ అలీ, చల్లగరుగుల తిరుపతి, పబ్బోజు సత్యనారాయణ చారి, వస్త్రం నాయక్, చీకుర్తి సుధాకర్, డీజే రాజేష్, యలవర్తి శ్రీనివాసరావు, గుడిసేవ నాగేశ్వరరావు, బీస సాంబయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, పంజాల సత్యం, తదితరులు పాల్గొన్నారు

## దర్గా ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు



**జహీరాబాద్, ఆగస్టు 31 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండలంలోని షేకాపూర్ లో గల హజ్రత్ షేక్ షాబుద్దీన్ దర్గా ఉత్సవాల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాలో చాదర్ సమర్పించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. మత సామరస్యం, సోదరభావం, శాంతి, ఐక్యతను పెంపొందించడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ చెశ్మొద్దీన్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, దర్గా నిర్వాహకులు, మత పెద్దలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ఉర్సు ఉత్సవాలు ప్రతీకలు



**జహీరాబాద్, ఆగస్టు 31 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండలంలోని షేకాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న హజ్రత్ షేక్ షహాబుద్దీన్ షహీద్ 676వ ఉర్సు ఉత్సవాల్లో జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డా. ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. దర్గాను సందర్శించి చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, శాంతి, సామరస్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. షేకాపూర్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అవసరమైన అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు హాజరైన భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, దర్గా నిర్వాహకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

### జిల్లా రెవెన్యూ అధికారి మాలతి



**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఆగస్టు 31**:ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి మాలతి సూచించారు.

సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా న్యాయ అధికారి హాజరై, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కోసం పంపుతున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 86 దరఖాస్తులు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎస్ ద్వారానే పంటల నమోదు

**జహీరాబాద్, ఆగస్టు 31 ప్రజాబలం ప్రతినిధి:** 2026 వానాకాలం నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్) ద్వారా పంటల నమోదు చేపడుతున్నట్లు న్యాల్కల్ మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రైవేట్ సర్వేయర్లు, వాలంటీర్లు సర్వే నంబరు, సబ్ డివిజన్ వారీగా క్షేత్రస్థాయిలో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి ఫొటోలు తీసి నమోదు చేస్తారని పేర్కొన్నారు. పత్తి, చెరకు, పెసర, కంది, సోయాబీన్, కూరగాయలు, ఆయిల్‌పామ్, పండ్లు, పూలతోటలతో పాటు అన్ని రకాల పంటలను నమోదు చేస్తారని తెలిపారు. వాస్తవంగా సాగు చేసిన పంటనే నమోదు చేయించుకోవాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని రైతులకు సూచించారు. డీసీఎస్ నమోదు ఆధారంగానే పంటల కొనుగోలుతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పలు పథకాలు అమలవుతాయని తెలిపారు. వాలంటీర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయికి వచ్చినప్పుడు రైతులు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి

### సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు నిరసనలు.. పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు దిశానిర్దేశం

**జహీరాబాద్, ఆగస్టు 31 ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఆ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుంచి 10వ తేదీ వరకు వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణపై సోమవారం జహీరాబాద్ పట్టణంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించేలా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు పార్టీ శ్రేణులకు సూచించారు.



సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు జరిగే కార్యక్రమాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీం, సీనియర్ నాయకులు నామా రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, కౌన్సిలర్లు అబ్దుల్లా, దీపక్, గౌస్‌గోరి, జాకీర్, జాహెద్, మహిపాల్, విశ్వేశ్వర్, ప్రవీణ్, శంకర్‌రెడ్డి, బరూర్ దత్తాత్రి, వెంకట్, నసీర్, కల్లెం రవీందర్, అక్బర్, మొహమ్మద్ అలీ, శివకుమార్ స్వామి, ఇంద్రారెడ్డి, వేణు, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు రాకేష్, ఫయాజ్, ప్రవీణ్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట రోడ్డుకు మోక్షం ఎప్పుడు

### ప్రమాదకరంగా మారిన రోడ్డు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 31 మంగపేట** మంగపేట మండలంలో సరైన రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు ఏటూరునాగారం నుంచి మంగపేట భద్రాచలం బూర్గంపాడు వెళ్లే రోడ్డు గుంతలు పడడంతో ప్రమాదకరంగా మారింది దీనితో ప్రయాణికులు ప్రయాణం చేయాలంటే అరచేతులో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణాలు చేయవలసిన వస్తుంది ముఖ్యంగా బస్సులు అంబులెన్సులు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతూ అత్యవసర సేవల వాహనాలు కూడా రోడ్డు సరిగా లేకపోవడంతో పేషెంట్ మృతి ఒడిలోకి వెళ్లే పరిస్థితి ఈ రోడ్డుపై కనబడుతుంది అడవి ప్రాంతంలో రాత్రి వేళలో ప్రయాణం చేయాలంటే ఏ క్షణాన ఏమి జరుగుతుందో నని భయంతో ప్రయాణాలు చేస్తున్నారు

రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క గారు చొరవ తీసుకొని ఏటూరు నాగారం నుండి బూర్గంపాడు వరకు రోడ్డు మరమ్మత్తులు చేయించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడవలసింది గా సీతక్కకు మంగపేట ప్రజలు కోరుతున్నారు

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన




**జహీరాబాద్, ఆగస్టు 31 ప్రజా బలం ప్రతినిధి:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ టౌన్ ఎస్సై లవకుమార్ సూచించారు. సోమవారం జహీరాబాద్‌లోని సిద్ధార్థ పాఠశాలతో పాటు అల్లీపూర్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బు సంపాదించేందుకు తప్పుడు మార్గాలను ఎంచుకుని అమాయక ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాల నుంచి రక్షించుకోవడానికి అవగాహన, అప్రమత్తతే ప్రధాన మార్గమన్నారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైళ్లను తెరవవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని చెప్పారు.

'మీ కుమారుడు లేదా కుమార్తె అరెస్టయ్యారు.. మా కస్టడీలో ఉన్నారు.. కేసు లేకుండా విడిచిపెట్టాలంటే డబ్బులు పంపండి' అంటూ సీబీఐ, ముంబయి పోలీసులు, కస్టమ్స్, ఈడీ అధికారుల పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్‌కు భయపడవద్దని తెలిపారు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

వ్యక్తిగత వివరాలు చెప్పొద్దు

క్రెడిట్, డెబిట్ కార్డు నంబర్లు, పిన్, లాగిన్, పాస్‌వర్డ్, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఉచితంగా లభిస్తుందని పబ్లిక్ వైఫైని ఉపయోగించవద్దని, తప్పనిసరి పరిస్థితుల్లో ఉపయోగించినా బ్యాంకింగ్ లావాదేవీలు చేయకూడదన్నారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డు లావాదేవీలను తరచూ పరిశీలిస్తూ అనధికారిక లావాదేవీలను గుర్తించాలని సూచించారు. ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై లవకుమార్ తెలిపారు.

# మేడ్చల్-మల్కాజిగిరి సాక్షరతకు జాతీయ స్థాయి గుర్తింపు



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, ఆగస్టు 31:** నవభారత సాక్షరతా కార్యక్రమం కింద మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. జిల్లాలో అమలు చేస్తున్న సాక్షరతా కార్యక్రమాలను కేంద్ర విద్యాశాఖ అభినందించింది. కార్యక్రమాల వివరాలతో కూడిన వ్యాసాన్ని పంపాలని కోరగా, అధికారులు రూపొందించిన వ్యాసాన్ని కేంద్ర విద్యాశాఖకు పంపించారు. దీంతో సోమవారం కేంద్ర విద్యాశాఖ తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాలో జిల్లా సాక్షరతా కార్యక్రమాలను ప్రచురించింది.




అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మార్గదర్శకత్వంలో జిల్లాలో సాక్షరతా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. అనిత తెలిపారు. సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని మున్సిపల్ సర్కిళ్లలో వనరుల వ్యక్తులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

అక్షరాస్యత లేని వారిని గుర్తించి వారికి సాక్షరతా కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అందుతున్న అవకాశాలపై వివరించినట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద ఉపాధ్యాయులు, అభ్యాసకులను నమోదు చేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ కృషి ఫలితంగా జిల్లాలో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరిగిందన్నారు.

జిల్లా సాక్షరతా కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం తమ బృందానికి మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచిందని అనిత తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను రాష్ట్రంలోనే వంద శాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

జాతీయ స్థాయిలో మేడ్చల్-మల్కాజిగిరి సాక్షరతకు ప్రశంసలు

# నిలిచిపోయిన సింగూరు ప్రాజెక్టు కాల్వ లైనింగ్ పనులు

## ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులకు ఇసుక కరువు

## ఇసుక లేక పనులను నిలిపివేసిన కాంట్రాక్టర్

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 31 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల సింగూరు ప్రాజెక్టు రివీట్మెంట్ దెబ్బ తినడంతో పనులు జరుగుతున్నాయి, అదే సమయంలో సింగూరు ప్రాజెక్టు కుడి ఎడమల కాలువల కింద సుమారు 40,వేల ఎకరాల పంట సాగు అవుతుంది, ఈ కాలువల సిమెంట్ లైనింగ్ పనులు, ఏకకాలంలో చేయడానికి ఆయకట్టుకు పంట విరామం ప్రకటించారు, పంట విరామం ప్రకటించి రెండేళ్లయిన, మరమ్మత్తులు ప్రారంభించలేదు, గతంలో ప్రాజెక్టులో నీటి







నిల్వ పూర్తిస్థాయిలో ఉన్న, సాగుకు నీరు ఇవ్వకుండా అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు, దీంతో ఆందోల్ నియోజకవర్గానికి సాగునీటి కొరత ఏర్పడింది, ఇప్పటికే క్రాప్ హాలిడే వల్ల, నాలుగు పంటలను కోల్పోయిన రైతులు, ఈ ఏడాది కూడా పంట విరామం ప్రకటించడంతో, మరో రెండు పంటలు కోల్పోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు, సాగునీటి కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు చేయడానికి, 163,కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది, భూ కాంట్రాక్టర్ ఈ పనులు దక్కించుకొని, పనులను ప్రారంభించారు, అయితే కాలువలకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి, సిమెంట్ పనులనుచేపట్టకపోవడంతో అధికారులు కాంట్రాక్టరును మార్చారు, ఇంతవరకు బాగానే ఉన్నా సింగూరు కాలువ పనులకు మరో సమస్య వచ్చి పడింది, ప్రాజెక్టు కాలువల పనులకు ఇసుక లేక నెలన్నరగ ఆగిపోయింది, ఇప్పటివరకు కేవలం నాలుగున్నర కిలోమీటర్ల వరకే పనులు అయ్యాయి, ఇసుక కొరత వంకతో కాంట్రాక్టర్ పనులను ఆపేశాడు, ఇటు అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నది, రైతులు ఆవేదన, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాల్వ పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.....

# అక్రమ మట్టి తవ్వకాలు పై రెవెన్యూ అధికారుల దాడి

మేడ్చల్ మల్కాజిగిరి  కీసర మండలం రాంపల్లి దాయారా సర్వేనెంబర్ 633లో గుట్టుచప్పుడు కాకుండా ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్,ఉఖా రమాకాంత్ తో కలిసి దాడులు నిర్వహించారు. సెలవ రోజు సైతం రెవెన్యూ అధికారులు దాడి చేసి మూడు లారీలను రెండు జెసిపి 210 హిట్టచీలను సీజ్ చేశారు. ఈ అక్రమ మట్టి తవ్వకాల వేనుక మెట్టు నరసింహా హస్తము ఉన్నట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. 633 సర్వే నెంబర్లు అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నటువంటి వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపర్యమైన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

# ఏటూరునాగారం మండల కాంగ్రెస్ నూతన కమిటీకి కసరత్తు

## పదవుల కోసం అభ్యర్థుల నుంచి పేర్ల స్వీకరణ..



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 31 ఏటూరు నాగారం** ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు ప్రక్రియ కొనసాగింది..

మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలోని వివిధ పదవులకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి పేర్లను స్వీకరించారు. త్వరలో పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు పదవులకు ఎంపికైన వారి పేర్లను ప్రకటించనున్నట్లు నాయకులు తెలిపారు.

నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యం మండల, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

కష్టపడిన కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యం. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నూతన కమిటీల్లో సముచిత ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు..

బిప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామ గ్రామాన ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి సీతక్క గారు తీసుకొస్తున్న నిధులు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాయకులు సూచించారు

బిఅసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి.ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలు, విమర్శలను సమర్థవంతంగా తిప్పికొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

బిప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పనిచేయాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ విజయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

భవిష్యత్ కార్యాచరణపై చర్చ.రానున్న రోజుల్లో పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు చర్చించి ప్రణాళిక రూపొందించారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ్ల దేవేందర్, ఆర్టిఏ నెంబర్ వసంత శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, ఎటూర్ నాగారం ఆత్మ డివిజన్ చైర్మన్ కర్ల అరుణ, జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,టౌన్ అధ్యక్షులు కే రంజిత్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, శివాలయం చైర్మన్ మడుగురి ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు కంట కృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు,సర్పంచులు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధాల సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

## మంగపేట మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 31 మంగపేట** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో చర్చకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.



మంగపేట మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మంగపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీ నారాయణ  అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ

– కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని కుడుముల లక్ష్మీ నారాయణ ఆరోపించారు.

– ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేయలేదని విమర్శించారు.

– కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

– సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.

– కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన తీరును ప్రజలకు వివరించి, ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

– బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

– మండలంలోని ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, ప్రజల సమస్యలు మరియు ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల తరఫున ప్రశ్నించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో  మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్, పప్పు వెంకట రెడ్డి, చీకుర్తి సుధాకర్, చల్లగురుగుల తిరుపతి, యాదండ్ల రాజయ్య, దంతనపల్లి నరేందర్, అయూబ్, ఇంతేహాస్ ఖుట్టు,గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు, నూనె లింగయ్య, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, రావుల రమణ, రొడ్డ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు,

# వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

మార్కాపురం  ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం నాడు  దోర్నాల మండలం గంటవానిపల్లెకు చేరుకున్నారు. జిల్లా నేతలు, అధికారులు సీఎం కు స్వాగతం పలికారు. తరువాత అయన వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను ప్రారంభించారు. ఫీడర్ కెనాల్ గేట్లు ఎత్తి నీటిని నల్లమల సాగర్కు విడుదల చేసారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి  ప్రజలు... రైతులు.. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సభా ప్రాంగణంలో ఆకుపచ్చ కండువాలను గాల్లోకి తిప్పుతూ వెలిగొండ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా మహిళలు హర్షం వ్యక్తం చేసారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి నైతులు ప్రజలు స్వచ్ఛంధంగా తరలి వచ్చారు. నిర్వాసితులు కుడా పెద్ద ఎత్తున సభకు హాజరైయారు. 30 ఏళ్ల కల సాకారం కానుండడంతో మార్కాపురం, ప్రకాశం జిల్లా వాసుల్లో పెద్ద ఎత్తున సంబరాలు. జరుపుకున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి. :: డి.ఆర్. ఓ. వి. రవి కుమార్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 31 కలెక్టరేట్** సోమవారం కలెక్టరేట్ (ఐ డి ఓ సి) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 14, ఇందిరమ్మ ఇండ్లకు 04, పెన్షన్లకు 02, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి.



ఈ సందర్భంగా డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్లూర్ 100ల సంవత్సరాల నుండి ఉన్న స్మశాన వాటికను, సర్వేలో మాకు వచ్చింది అంటున్న కొందరు వ్యక్తులు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 31 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో వందల సంవత్సరాల నుండి పెద్దలు హిందూ స్మశాన వాటికగా పేరు పెట్టి స్థలాన్ని చూపించారు సర్వే నెంబర్ 417,17,16, గల భూమి ఎన్నో సంవత్సరాల నుండి హిందూ స్మశాన వాటికగా ఉపయోగిస్తున్న స్మశాన వాటికపై ఈనాడు స్మశాన వాటిక మా కబ్జాలో ఉంది అని కొందరు వ్యక్తులు ప్రైవేటు సర్వే చేయించి సర్వేలో మాకు వచ్చిందని స్మశాన వాటికను కబ్జా చేయాలని చూస్తున్నారు ఇట్టి విషయాన్ని గమనించిన 22 కులవృత్తుల వారు ఈ స్థలము మా హిందూ స్మశాన వాటిక స్థలం అని గమనించిన కొందరు పెద్దలు కులవృత్తుల వారునాయకులు కలసి గ్రామపంచాయతీ అవరణంలో గ్రామ సెక్రెటరీ గోపాల్ గారికి స్మశాన వాటికి సంబంధించిన వినతి పత్రం అందజేసి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి22 కులవృత్తుల హిందువుల స్మశాన వాటితో కేటాయించిన స్థలము అధికారికంగా స్థలం యొక్క విస్తీర్ణం చూసి హిందువులకు సంబంధించిన స్మశాన వాటిక స్థలమును వారికి ఇచ్చేలా కృషి చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా మర్పల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో మర్పల్లి రెవెన్యూ అధికారికి స్మశాన వాటికను కొందరువ్యక్తులు మా సర్వే నంబర్లు ఉంది అని కడీలు పాతి ఫినిషింగ్ వేయడం జరిగింది కానీ స్థలము తాత ముత్తాతల నుండి 22 కుల వృత్తుల వారికి స్మశానవాటికగా ఆ స్థలాన్ని ఆనాడు పెద్దలు చూపించారు కాబట్టి ఇట్టి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందిపెద్దల సమక్షంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు వినతిపత్రం పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే పెద్దలు స్మశాన వాటికకుఇచ్చిన స్థలాన్ని రెవెన్యూ అధికారులు కూడా వెంటనే స్పందించి దర్యాప్తు చేసి వెంటనే స్థలాన్ని పూర్తిస్థాయిలో హిందూ స్మశాన వాటికకు కేటాయించిన స్థలాన్ని ఇప్పించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో హిందూ కమిటీ పెద్దలు గ్రామప్రజలు వివిధ కులాల కులవృత్తులకు సంబంధించిన పెద్దలు అధికారులను కలిసి వినతి పత్రం అందరం అందజేయడం జరిగిందని తెలిపారు



# ఓకే శిరీష కు న్యాయం జరిగేనా....?

**హత్య చేసిన హంతకుడుని బహిరంగ ఎన్కౌంటర్ చేయాలని**

**శిరీష హత్యను తీవ్రంగా ఖండించిన ఆదివాసి సంఘాలు**

**చంద్రుగొండ భారీ కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన**

**హత్యను తీవ్రంగా ఖండించిన ఆదివాసి సంఘాలు, అఖిలపక్షం నాయకులు**

**చంద్రుగొండ ఆగస్టు 31 ప్రజాబలం ప్రతినిధి:–** ఊకే శిరీషను హత్య చేసిన నిందితులను బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని ఆదివాసి సంఘం నాయకులు, అన్ని పార్టీల నాయకులు కుల సంఘాల పెద్దలు, డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం చెవిటి గూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష హత్యను తీవ్రంగా ఖండిస్తూ... సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ముఖ్య నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, వేదకుల సంఘాల నేతలు, పాల్గొని ఊకే శిరీష కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...





మారుమూల అటవీ ప్రాంతంలో ఓ పేద గిరిజన కుటుంబంలో జన్మించిన శిరీష తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా ఉన్నత చదువులు చదివి హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తూ తన తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తుంది. అలాంటి ఆడపిల్లను కొంతమంది కామాంధులు విచక్షణారహితంగా దాడి చేసి హత మార్చడం సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి కామాంధుల పట్ల కఠినంగా వ్యవరించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను బహిరంగంగా ఎన్కౌంటర్ చేస్తే మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కావని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి రూ 50 లక్షల నష్టపరిహారంతో పాటు, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, డిమాండ్ చేశారు.

## పదవి విరమణ పొందుతున్న పిల్లోడి లక్ష్మయ్య ను ఘనంగా సన్మానించిన ఆత్మీయులు




**వికర్వ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 31 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన పిల్లోడి లక్ష్మయ్య ఉపాధ్యాయ వృత్తిలో 60 సంవత్సరాలు పూర్తి కావడం జరిగిందని తెలిపారు పదవి విరమణ పొందుతున్న పిల్లోడి లక్ష్మయ్య ని ఘనంగా సన్మానించిన పంచలింగాల్ ఆత్మీయులు స్నేహితులు సహోదరులు మొట్టమొదట అపార్ట్మెంటు పంచలింగాల్ పాఠశాలవిధి నిర్వహణలో వారు ఎంతో చక్కగా విద్యాభ్యాసాన్ని బోధించి అనేకమంది విద్యార్థులను డాక్టర్లుగా టీచర్లుగా పోలీసు అధికారులుగా ఐఏఎస్ ఐపీఎస్ ఇలా అనేక రంగాల్లో గొప్ప గొప్ప ప్రయోజకులుగా తయారుచేసే ఉద్యోగం టీచర్ ఉద్యోగం అని సభముఖంగా పెద్దలు తెలియజేశారు వ్యక్తిగతంగా కానీ విధి నిర్వహణలో కానీ మంచి సుగుణములు గల ఉపాధ్యాయులు మన పిల్లోడి లక్ష్మయ్య అని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేదలు ఉంటారు అని గమనించిన పిల్లోడి లక్ష్మయ్య సార్ విద్యార్థులకు చక్కటి విద్యను అందించి క్రమశిక్షణతో వారు ఏ పాఠశాలలో చేసినా ఆ పాఠశాలలో 100% రిజల్ట్ విద్యార్థులో రావాలని అతను విద్యార్థులకు చాలా కృషి చేసేవాడు అని తెలిపారు కుటుంబ పరంగా కూడా చిన్నతనంలోనే నాన్నను కోల్పోయిన పిల్లోడి లక్ష్మయ్య కుటుంబ భారం అంతా తన భుజాలపై వేసుకొని అక్కాచెల్లెళ్లను తమ్ముళ్ళని ఎంతో ప్రేమగా ఆప్యాయంగా హక్కును చేర్చుకొని అందరికీ విద్యాభ్యాసం కొనసాగించి అందరికీ పెళ్లిళ్లు చేసి నా మంచి మనసున్న మంచి ఉపాధ్యాయుడు పిల్లోడి లక్ష్మయ్య అని సభాముఖంగా తెలియపరిచారు వారి కుటుంబ సభ్యులు కూడా స్టేజిపై తన అన్నగారు చూపిన ప్రేమను మాటల్లో చెప్పలేనంత అమ్మానాన్న తానే అయి మమ్మల్ని పెంచి పెద్ద చేసి మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరుకునే వ్యక్తి మా అన్నయ్య ఈరోజు పదవి విరమణ పొందడం ప్రభుత్వ ఆదేశాల మేరకు సరైనది కావచ్చు కానీ మాకు కొద్దిగా బాధ కరంగా అనిపిస్తుందని తెలిపారు అదే విధంగా పదవి విరమణ కార్యక్రమానికి పెద్దలు ఉపాధ్యాయులు నాయకులు స్నేహితులు విద్యార్థులు శ్రేయోభిలాషులు రక్తసంబంధికులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని పిల్లోడిలక్ష్మయ్య నిండు నూరేళ్లు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో మిగిలిన శేష జీవితం ఆనందంగా గడపాలని ప్రతి ఒక్కరూ ఆశీర్వాద వచనం తెలుపుతూ కార్యక్రమానికి వచ్చి ఆశీర్వదించినట్టు తెలిపారు

## ఇంద్రకీలాద్రి లో అభివృద్ధి పనులను పరిశీలించిన ఉన్నతాధికారులు

విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి కె. కన్నబాబు దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ సోమవారం ఉదయం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు.?ముందుగా ఇంద్రకీలాద్రికి చేరుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ గారికి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇా) వి.కె. శీనా నాయక్, ఆలయ ప్రధానార్చకులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కమిషనర్ కి ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందజేసి, శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను బహూకరించారు.?

ఇంద్రకీలాద్రిపై నిర్మాణంలో ఉన్న ప్రతిష్టాత్మక 'ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్' పనులనుఉన్నతాధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్‌ను ప్రధాన ఆలయ మార్గంతో అనుసంధానించే (అనీనినివఇఃబితిలతిబిఎ) సాంకేతిక అంశాలపై చెన్నై నుండి విచ్చేసిన నిపుణులైన ప్లానర్స్ (ఖశ్రీజీనినివతీబ) బృందంతో సుదీర్ఘంగా చర్చించారు.?మహా మండపం క్యూ లైన్లలో నడక: మహా మండపం వద్ద క్యూ లైన్ల నిర్మాణ తీరును స్వయంగాపరిశీలించేందుకు అధికారులు క్యూ లైన్లలో నడిచి, భక్తుల రద్దీ నియంత్రణ, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. ఇటీవల ప్రారంభమైన నూతన 'కనకదుర్గ అన్నప్రసాద సదనం'తో పాటు మహా మండపంలోని వివిధ విభాగాలను పరిశీలించి సేవల నిర్వహణపై ఆరా తీశారు.?రానున్న ఉత్సవాల దృష్ట్యా పనులు వేగవంతం చేయాలి అని సూచించారు.?రాబోయే ప్రతిష్టాత్మక 'శ్రీదేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాల' నాటికి లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో వసతులు అందుబాటులోకి తేవాలని, ఇందుకోసం నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి, కమిషనర్ గార్లు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.?ఈ పరిశీలన కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇా) వి.కె. శీనా నాయక్, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ (అఇ) శేఖర్, చెన్నై ప్లానర్స్ బృందం, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇఇ) ఎల్. రమాదేవి, డీఈఈలు, ఏఈవోలు మరియు ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడి ...

అలాగే జాతీయ అధ్యక్షులు ఖర్గే పై బీజేపీ పార్టీ వ్యవహరించిన తీరును నిరసిస్తూ మరియు విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగించిన ఘటనకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేసారు.బీజేపీ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ రాష్ట్ర కార్యాలయంకు నల్లరంగులు పూసి నిరసన తెలిపి ఆఫీస్ ఎదుట బీజేపీ పార్టీ జెండాతో పాటు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.నిరసనను పోలీసులు అడ్డుకుని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డితో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com